## సాధారణ సర్వ సభ్య సమావేశపు నోటీసు

విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ సర్వ సభ్య సమావేశము, ఎజెండాలో పొందుపరచిన అంశములను చర్చించుటకుగాను ది.22-08-2008 శుక్రవారం ఉదయం గం.10.30 ని॥లకు విజయవాడ నగరపాలక సంస్థ సభా హాలు నందు జరుగును. కావున సభ్యులందరు హాజరు కాగోరుచున్నాను.

నగరపాలక సంస్థ కార్యాలయము, సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ, తేది: 14-08-2008. విజయవాడ నగరపాలక సంస్థ.

## ఎజెండా

1/188- ది.20-06-2008 శుక్రవారం ఉదయం గం.10.30 ని॥లకు మరియు ది.21-06-2008 శనివారము ఉదయం గం.10.30 ని॥లకు జరిగిన సాధారణ సర్వ సభ్య సమావేశపు తీర్మానములను ధృవపర్చుట గురించి.

2/189- విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ చట్టములోని 122వ సెక్షన్ ననుసరించి వార్డు మెంబర్లచే వేయబడిన ప్రశ్నలు.

3/190- శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానములో ది.03-01-2008న ప్రమాదం జరిగిన తరువాత ఇంద్రకీలాద్రి కొండ ప్రాంతమున అభివృద్ధి పనులు దేవస్థానం వారు చేపట్టుట జరిగినది. ఈ అభివృద్ధి పనులలో భాగంగా ప్రస్తుతము ఉన్న ఘాటు రోడ్డు వెడల్పుచేయు పని చేపట్టబడినది.

శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం వారు అరండల్ సత్రము వద్దనున్న 50,000 గ్యాలన్ల సామర్థ్యము గల హై లెవల్ రిజర్వాయర్‌ను ఘాట్ రోడ్డు వెడల్పుచేయు నిమిత్తం తొలగించవలసినదిగా కోరియున్నారు. ఈ రిజర్వాయరు ది.11-04-1929 తేదీన జాతిపిత మహాత్మా గాంధీ గారిచే ప్రారంభించబడినది. ప్రస్తుతం ఈ రిజర్వాయరు నుండి అర్జున వీధి బూస్టరు ద్వారా కొండ ప్రాంతమునకు త్రాగునీరు సరఫరా చేయబడుచున్నది. దేవస్థానం వారు చుట్టు ప్రక్కల ఉన్న ఇళ్లను తొలగించిన తరువాత ఈ రిజర్వాయరు యొక్క ఉపయోగము తగ్గినది మరియు ప్రస్తుతము ఈ రిజర్వాయరు ద్వారా నీటి సరఫరా చేయుచున్న ప్రాంతములకు ప్రత్యామ్నాయ మార్గము ద్వారా నీటి సరఫరా చేయవచ్చును. కావున ఈ రిజర్వాయరును తొలగించి మరియు ఇదే సామర్థ్యము గల నూతన రిజర్వాయరు వాటర్ వర్క్సు నందు నిర్మించుటకు అగు ఖర్చు మరియు స్థలము ఖరీదుతో కలిపి సుమారుగా రూ.147.00 లక్షలు అగును. కాన పై విషయముపై తగు నిర్ణయము కొరకు కౌన్సిల్ ముందు ఉంచడమైనది. (ఆర్.సి.ఇ6-125780/08).

(కార్పోరేషన్ వారి తీర్మానము నెం.171, తేది: 21-06-2008 నందు వాయిదా వేయడమైనది)

4/191-(1) విజయవాడ - గుంటూరు -తెనాలి - మంగళగిరి పట్టణాభివృద్ధి సంస్థ వారు ది.14-08-07న నిర్వహించిన సిటీ డెవలప్‌మెంట్ మీటింగ్ నందు విజయవాడ పార్లమెంట్ మెంబరు శ్రీ లగడపాటి రాజగోపాల్ (లోక్ సభ), విజయవాడ నగర చుట్టు ప్రక్కల నున్న 7 గ్రామములలో ప్రాథమిక సౌకర్యములు అనగా నీటి సరఫరా, భూగర్భ మురుగు నీటి పారుదల మరియు కాలువల నిర్మాణములు చేపట్టవలసినదిగా వి.జి.టి.యం. పట్టణాభివృద్ధి సంస్థ వారిని కోరియున్నారు.

(2) వి.జి.టి.యం. పట్టణాభివృద్ధి సంస్థ వారు విజయవాడ నగరానికి సమీపంలోవున్న కానూరు, యనమలకుదురు, రామవరప్పాడు, ప్రసాదంపాడు, ఎనికేపాడు, గొల్లపూడి మరియు నున్న మొదలగు 7 గ్రామములకు సంబంధించిన వాటర్ సప్లయి, సూయెరేజ్ సిస్టం, స్టార్మ్ వాటర్ డ్రైనేజి సిస్టంనకు ఇంటిగ్రేటెడ్ అండ్ కాంప్రహెన్సివ్ డెవలప్‌మెంట్‌కు DPR లు తయారు చేసినారు.

(3) DPR రిపోర్టును రూ.134.46 కోట్ల ప్రాజెక్టు అంచనా తయారు చేసి JNNURM మిషన్ వారికి సమర్పించుటకుగాను, సదరు రిపోర్టును APUFIDC వారికి సమర్పించుట జరిగినది.

(4) JNNURM షరతుల ప్రకారం, ప్రాజెక్టు విలువలో కేంద్ర ప్రభుత్వము వాటా 50%, రాష్ట్ర ప్రభుత్వము వాటా 20% మరియు స్థానిక సంస్థల వాటా 30% భరించవలసివున్నది.

(5) ఈ దశలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారు లేఖ నెం.11580/12/2008-1, ది.11-7-2008 M.A. & U.D. Department శ్రీ ఎల్.రాజగోపాల్, ఎం.పి., విజయవాడ వారి లేఖను పరిశీలించి రిమార్కులు గౌరవనీయులైన చీఫ్ మినిష్టర్ గారు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారికి పంపవలసినదిగా ఆదేశించినారు.

(6) ఈ గ్రామములు గ్రేటర్ విజయవాడ పరిధిలో వున్నవి. ప్రతిపాదించిన ప్రాజెక్టులు విజయవాడ నగర శివార్ల ప్రాంతంలో వున్న 7 గ్రామాలకు సంబంధించినది. విజయవాడ నగరపాలక సంస్థ యు.ఎల్.బి., వాటాను భరించే పరిస్థితిలో లేదు. గ్రామ పంచాయితీలు మరియు వి.జి.టి.ఎం., పట్టణాభివృద్ధి సంస్థ కూడా యు.ఎల్.బి. షేరు రూ.40.34 కోట్లు భరించే స్థితిలో లేదు.

(7) కావున ఇదొక ప్రత్యేక అంశముగా భావించి, యు.ఎల్.బి. షేరు రూ.40.34 కోట్లు కూడా రాష్ట్ర ప్రభుత్వము వారే భరించి గ్రాంటుగా మంజూరు చేయవలసినదిగా, ప్రభుత్వము వారిని కోరుచూ, కౌన్సిల్ వారి నిర్ణయం కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.SE / 10196 / JNNURM / 2006).

5/192- విజయవాడ నగరములో కృష్ణా నది మరియు బుడమేరు వరద బాధితుల పునరావాసము కొరకై భారత ప్రభుత్వము వారు జవహర్ లాల్ నెహ్రూ జాతీయ పట్టణ పునరుద్దరణ పథకము (JNNURM) క్రింద మొదటి దశ నందు 15,000 గృహములు, మౌలిక సదుపాయములతో కలిపి అంచనా మొత్తము రూ.258.74 కోట్లు మంజూరు చేసియున్నారు. ఈ పథకములో నిర్మించు నివాస గృహమునకు రూ.1.32 లక్షలు అంచనా మొత్తముగా శాంక్షను చేసియున్నారు.

అదే విధముగా అభ్యంతరకరమైన ఆక్రమిత ప్రదేశములలో నివసించు వారి పునరావాసము కొరకై భారత ప్రభుత్వము వారు రెండవ దశ నందు అదనముగా 6,752 గృహములను మౌలిక సదుపాయముతో కలిపి అంచనా మొత్తము రూ.190.88 కోట్లకు మంజూరు చేసియున్నారు. ఈ పథకములో నిర్మించు నివాస గృహమునకు రూ.1.40 లక్షలు అంచనా విలువగా మంజూరు చేసియున్నారు.

పై రెండు దశల యందు మంజూరైన మొత్తములలో కేంద్ర ప్రభుత్వము వారు 50%, రాష్ట్ర ప్రభుత్వము వారు 20%, బ్యాంకు లోను 20% మరియు లబ్దిదారులు 10%గాను భరించవలసియున్నది.

ప్రభుత్వము వారి నిబంధన ప్రకారము G+3 పద్దతిలో గృహములు నిర్మించుటకు APSHCL వారు 1152 గృహములు నిర్మాణపు పనులను కాంట్రాక్టరులకు అప్పగించినారు. మిగిలిన గృహముల నిర్మాణము కొరకు 2007-08 ఎస్.ఎస్.ఆర్. రేట్లతో అంచనాలను తయారు చేయగా గృహము ఒక్కింటికి నిర్మాణ వ్యయము రూ.1.70 లక్షలు అయినది. అంచనా విలువ రూ.1.70 లక్షలతో టెండర్లను పిలిచి కాంట్రాక్టర్లకు 5,632 గృహములు నిర్మాణపు పనులను అప్పగించటమైనది. అనగా నిర్మాణ వ్యయము గృహము ఒక్కింటికి శాంక్షన్ విలువ కంటే (1.70 - 1.32 = 0.38) రూ.38,000/-లు అదనముగా అగును. ప్రభుత్వము వారి ఉత్తర్వుల మేరకు కాంట్రాక్టర్లకు స్టీలు మరియు సిమెంటు మెటీరియల్స్‌పై పెరిగిన రేట్లకు అదనముగా ఇవ్వవలసియున్నది. కావున అదనపు వ్యయము మరింత పెరుగుటకు అవకాశము కలదు.

మొదటి దశ యందు మంజూరైన 15,000 గృహములలో మిగిలిన (15,000-6,784 = 8,216) గృహముల నిర్మాణమునకు అమలులో ఉన్న స్టీలు మరియు సిమెంటు రేట్లతో అంచనాలను తయారు చేయగా గృహము ఒక్కింటికి అంచనా విలువ రూ.1.90 లక్షలు అయినది. అంచనా విలువ రూ.1.90 లక్షలతో 8,216 గృహముల నిర్మాణపు పనులను పట్టణములోని 17 మంది బిల్డర్లకు నామినేషన్ పద్దతిపై అప్పగించటమైనది. కార్పోరేషన్ వారు తీసుకున్న ఈ చర్యకు అనుమతి నిమిత్తము ప్రభుత్వము వారికి వ్రాయుట జరిగినది. బిల్డర్లకు అప్పగించిన ఈ 8,216 గృహములకు గృహము ఒక్కింటికి శాంక్షన్ విలువ కంటే (1.90 - 1.32 = 0.58) రూ.58,000/-లు అదనముగా అగును. స్టీలు మరియు సిమెంటు మెటీరియల్స్‌పై పెరిగిన రేట్లను కాంట్రాక్టర్లకు యిచ్చినచో ఈ అదనపు వ్యయము మరింత పెరుగుటకు అవకాశము కలదు.

పనులు జరుగుచున్న ప్రదేశముల వివరములు ఈ క్రింది విధముగా ఉన్నవి :

| Sl. No. | Location | No.of Blocks | No.of Units/ Beneficiaries |
|---|---|---|---|
| 1. | Vambay Colony (Package C1) | 21 | 672 |
| 2. | Vambay Colony (Package C2) | 21 | 672 |
| 3. | New R.R.Pet (Package 1) | 19 | 608 |
| 4. | New R.R.Pet (Package 2) | 18 | 576 |
| 5. | New R.R.Pet (Package 3) | 17 | 544 |
| 6. | Machavaram (Sector-A – Vambay Colony) | 14 | 448 |
| 7. | Payakapuram, Sundaraiah Nagar, Radhanagar. | 11 | 352 |
| 8. | Kundavari Kandrika | 7 | 224 |
| 9. | Vambay Colony (Package – H3) | 12 | 384 |
| 10. | Jakkampudi (Package – 1) | 18 | 576 |
| 11. | Jakkampudi (Package – 2) | 18 | 576 |
| 12. | Vambay Colony (Package – H1) | 16 | 512 |
| 13. | Vambay Colony (Package – H2) | 20 | 640 |
| | Total : | 212 | 6784 |

నామినేషన్ పద్ధతిపై బిల్డర్లకు అప్పగించిన పనుల వివరములు ఈ క్రింది విధముగా ఉన్నవి :

| Sl. No. | Name of the Builders | No.of Housing Units | Estimate Amount (Rs.in lakhs) |
|---|---|---|---|
| 1. | Sri A.Nagamalleswara Rao | 480 | 912.00 |
| 2. | Sri A.Nagamalleswara Rao | 480 | 912.00 |
| 3. | Sri A.Siva Reddy / Sri S.Vishnu / Sri C.Satish | 512 | 972.80 |
| 4. | Sri V.Ranga Prasad | 480 | 912.00 |
| 5. | Sri K.Santha Ram Prasad / Sri Y.V. Ramana Rao. | 504 | 957.60 |
| 6. | Sri T.Rama Krishna | 480 | 912.00 |
| 7. | Sri G.Narayana Rao | 480 | 912.00 |
| 8. | Sri D.Ram Babu | 480 | 912.00 |
| 9. | Sri Ch.Krishna Rao & Ch.Sudhakar | 480 | 912.00 |
| 10. | Sri Ch.Ajay Kumar | 480 | 912.00 |
| 11. | Sri A.Baig (AB Constructions) | 480 | 912.00 |
| 12. | Sri Bode Prasad | 480 | 912.00 |
| 13. | Sri J.Kiran Kumar | 480 | 912.00 |
| 14. | Sri K.S.R.K. Prasad | 480 | 912.00 |
| 15. | Sri R.V. Swamy | 480 | 912.00 |
| 16. | Sri K.V. Narasaiah | 480 | 912.00 |
| 17. | Sri K.Pitcheswara Rao | 480 | 912.00 |
| | Total : | 8,216 | 15,610.40 |

రెండవ దశ యందు శాంక్షన్ అయిన **6,752** గృహములకు **2008-09** ఎస్.ఎస్.ఆర్. రేట్లతో అంచనాలను తయారు చేయగా నిర్మాణపు వ్యయము గృహము ఒక్కింటికి రూ.**2.25** లక్షలు అగును. అనగా నిర్మాణ వ్యయము గృహము ఒక్కింటికి శాంక్షన్ విలువ కంటే **(2.25 - 1.40 = 0.85)** రూ.**85,000/-**లు అధికముగా అగును. పెరిగిన స్టీలు, సిమెంటు రేట్లను కాంట్రాక్టర్లకు ఇవ్వవలసి ఉన్నందున ఈ అదనపు వ్యయము మరింత పెరుగుటకు అవకాశము కలదు.

పైన తెలిపిన విధముగా గృహముల నిర్మాణమును చేపట్టిన ఈ ప్రాజెక్టు నందు అగు అదనపు వ్యయము ఈ క్రింది విధముగా ఉండును :

For Phase – I

| Sl. No. | No.of Units | Sanctioned Unit rate Rs. in lakhs | Unit rate As per execution | Escalated rate per for unit | Escalated amount in lakhs | Remarks |
|---|---|---|---|---|---|---|
| 1 | 1152 | 1.32 | 1.32 | 0 | 0 | |
| 2 | 5632 | 1.32 | 1.70 | 0.38 | 2140.16 | |
| 3 | 8216 | 1.32 | 1.90 | 0.58 | 4765.28 | |
| Infrastructure escalation @ 25% on 60.74 Cr. | | | | | 1518.50 | |
| Total amount of escalation | | | | | 8423.94 | |

For Phase – II

| Sl. No. | No.of Units | Sanctioned Unit rate Rs. in lakhs | Unit rat As per execution | Escalated rate per for unit | Escalated amount in lakhs | Remarks |
|---|---|---|---|---|---|---|
| 1 | 6752 | 1.40 | 2.25 | 0.85 | 5739.20 | |
| Infrastructure escalation @ 12% on 96.352 Cr. | | | | | 1156.22 | |
| Total amount of escalation | | | | | 6895.42 | |

ప్రభుత్వము వారి ఉత్తర్వుల మేరకు పెరిగిన సిమెంటు, స్టీలు రేట్లను కాంట్రాక్టర్లకు ఇవ్వవలసి వున్నందున ఈ అదనపు వ్యయము మరింత పెరుగుటకు అవకాశము కలదు.

పైన తెలుపబడిన విధముగా, మొదటి దశ గృహ నిర్మాణ ప్రాజెక్టు నందు రూ.**8,423.94** లక్షల రూపాయలు అదనముగా ఖర్చు అగును. రెండవ దశ గృహ నిర్మాణ ప్రాజెక్టు నందు రూ.**6,895.42** లక్షల రూపాయలు అదనముగా ఖర్చు అగును.

శాంక్షన్ విలువ కంటే అగుచున్న అదనపు వ్యయముపై తగు నిర్ణయము కొరకు కౌన్సిల్ వారి ముందు ఉంచటమైనది. **(ఆర్.సి.125847/2008).**

**6/193-** శ్రీమతి టి.శకుంతల, మాజీ మేయరు మరియు 7వ డివిజన్ కార్పొరేటర్ గారు ది.**1-7-2008**వ తేదీ గల వారి లేఖలో **47**వ డివిజన్ నందు గల స్కూలును **7**వ డివిజన్‌లోనికి మార్చి స్కూలును మంజూరు చేయవలసినదిగా కోరుచూ, సదరు స్కూలును నడుపుటకు భవనము, స్థలము చూపించగలననియు మరియు స్కూలు అభివృద్ధి కొరకు దాతలను తీసుకొని రాగలనని అంగీకారము తెలిపియున్నారు.

**47**వ డివిజన్‌లో గల నగరపాలక సంస్థ ప్రాధమికోన్నత పాఠశాల అయిన శ్రీ తాడేపల్లి రాఘవనారాయణ శాస్త్రి పాఠశాల శిధిలావస్థలో వుండి నివాస యోగ్యముగా లేనందున మరియు ప్రభుత్వ ఉత్తర్వులలో గల అప్పరు ప్రైమరీ పాఠశాలను ఉన్నత పాఠశాలలో విలీనం చేయవలసినదిగా ఉత్తర్వులు యిచ్చియున్నందున పై ప్రాధమికోన్నత పాఠశాలను A.K.T.P.M. High School లో విలీనం చేయుట జరిగినది. మరియు అచ్చట గల విద్యార్థులను అచ్చటనే దగ్గరలో గల ప్రశాంతి ప్రాధమిక పాఠశాలలో ఈ స్కూలులోని అనగా **1** నుండి **5**వ తరగతులు గల విద్యార్థులను కూర్చోబెట్టుట జరిగింది.

ఆఫీసు అధికారులు గౌరవ కార్పొరేటరు గారి కోర్కె మేరకు **7**వ డివిజన్ నందు తనిఖీ చేయగా, ఆ ఏరియాలో పేద ప్రజలు నివసించు ప్రాంతమనియు అందుచేత **7**వ డివిజన్‌లో ప్రాధమిక పాఠశాల ప్రారంభించుట ఎంతో ఆవస్యకత వున్నదనియు, కావున ఆ ప్రాంతములో అనగా **7**వ డివిజన్‌లో Telugu / English మీడియంలో ప్రాధమిక పాఠశాలను ప్రారంభించవచ్చుననియు వారి రిమార్కులలో తెలిపియున్నారు.

పాఠశాలకు accommodation provide చేసినచో **47**వ డివిజన్‌లోని పాఠశాలను **7**వ డివిజన్‌కు మార్చవచ్చును. కనుక, **47**వ డివిజన్‌లో గల శ్రీ తాడేపల్లి రాఘవ నారాయణ శాస్త్రి నగరపాలక సంస్థ ప్రాధమికోన్నత పాఠశాలను **7**వ డివిజన్‌కు మార్పు చేయుచూ Telugu / English మీడియం పాఠశాలగా వుపయోగించుకొనే విధముగా కార్పొరేషన్ వారిని కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది. **(ఆర్.సి.కె1-129225/08).**

**7/194-** జి.ఓ. నెం.**94,** తేది: **1-7-2003** నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం జూన్ మాసం నుండి అమలులో వచ్చు విధముగా స్టాండర్డ్ షెడ్యూల్ ఆఫ్ రేట్స్ నిర్ణయించవలసిన దిగా ఉత్తర్వులు జారీ చేసి యున్నారు. అందుపై బోర్డు ఆఫ్ చీఫ్ ఇంజనీర్సు వారు ది.**24-05-2008** మరియు ది.**18-06-2008**న సమావేశమై **2008-09** సంవత్సరమునకు కావలసిన కామన్ స్టాండర్డ్ షెడ్యూలు రేట్లను అన్ని ఇంజనీరింగ్ డిపార్టుమెంటులకు వర్తించు విధముగా నిర్ణయించినారు. బోర్డు ఆఫ్ చీఫ్ ఇంజనీర్స్ వారు ప్రొడీడింగ్స్ నెం. ENC/IW/P&M/EE3/DEE10/AE/13305/2008, తేది: **31-05-2005** మరియు ప్రొసీడింగ్స్ నెం.CEB/TA8/AEE3/SSR/2008-2009, Dt.18-06-2008 నందు **2008-09** సంవత్సరమునకు సంబంధించిన రేట్లు అన్ని ప్రభుత్వ కార్యాలయములకు విడుదల చేసినారు.

**2008-09** సంవత్సరము కామన్ స్టాండర్డ్ షెడ్యూలు రేట్లను కౌన్సిల్ వారి ముందుంచుచూ సదరు రేట్లను విజయవాడ నగరపాలక సంస్థ తయారుచేయు అంచనాలలో అమలుపరచుటకు కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవటమైనది. (ఆర్.ఇ**6-25295/02**).

**8/195-** నగరములోని దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం వారు కొండ చుట్టు ప్రక్కల ప్రాంతము అభివృద్ధి చేయుటకు తగు చర్యలు తీసుకొనుచున్నారు. అందులో భాగముగా గుడి వద్ద నున్న వాటర్ ట్యాంకు, సులభ కాంప్లెక్స్ తొలగించవలసియున్నది.

విజయవాడ నగరపాలక సంస్థ, దుర్గ గుడి వద్ద ప్రస్తుతము వున్న సులభ కాంప్లెక్సు మరియు వాటర్ ట్యాంకు (GLSR) తొలగించుటకు మేయరు గారి అనుమతితో దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం వారిచే ప్రస్తుతము వున్న సులభ టాయ్‌లెట్ కాంప్లెక్సు తొలగించుటకు మరియు క్రొత్త టాయ్‌లెట్ కాంప్లెక్సు నిర్మించుటకు అగు వ్యయం రూ.**7.00** లక్షలు కార్పోరేషన్ వారికి జమ చేయుట (లేదా) వి.ఎం.సి. వారు సూచించిన స్థలంలో దుర్గా మల్లేశ్వరస్వామి దేవస్థానం వారు టాయ్‌లెట్ కాంప్లెక్సు నిర్మించుటకు దేవస్థానం వారికి వ్రాసిన లెటర్‌ను ర్యాటిఫికేషన్ కొరకు కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.ఇ**6-128862/08**).

**9/196-** అక్టోబరు, **2007**వ సంవత్సరములో గౌరవనీయులు కేంద్ర పట్టణాభివృద్ధి శాఖామాత్యులు శ్రీ బి.జైపాల్ రెడ్డిగారు విజయవాడ నగరములో JNNURM ప్రాజెక్టులను ప్రారంభించుటకు వచ్చిన సందర్భములో వాంబే కాలనీ వాసులు తమ గృహములకు మరమ్మత్తులు చేయవలసినదిగా కోరియున్నారు. అందుపై వాంబే కాలనీలో నున్న **3,373** గృహములకు మరమ్మత్తులు చేయుటకు డిటైల్డ్ ప్రాజెక్టు రిపోర్టు తయారుచేసి SLNA ద్వారా గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారికి పంపుట జరిగినది. ఈ DPR లు 31వ CSMC మీటింగ్ తేది: **13-02-2008**న రూ.**773.81** లక్షలకు ఆమోదించినారు. తదుపరి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు ఈ పథకమునకు పరిపాలనా ఆమోదమును జి.ఓ. ఆర్.టి. నెం.**941** ఎం.ఏ., తేది: **01-07-2008**న ఈ క్రింది తెలుపబడిన ఆర్థిక విధముగా ఆమోదించినారు.

| ప్రాజెక్టు విలువ | కేంద్ర వాటా **50%** | రాష్ట్ర ప్రభుత్వ వాటా **20%** | వి.ఎం.సి. వారి వాటా **30%** |
|---|---|---|---|
| రూ.**773.81** లక్షలు | రూ.**386.91** లక్షలు | రూ.**154.76** లక్షలు | రూ.**232.14** లక్షలు |

పైన తెలుపబడిన జి.ఓ.ను సమాచార నిమిత్తం కౌన్సిల్ వారి ముందుంచడమైనది. (ఆర్.సి.నెం.సి.ఇ.-**10196**/ JNNURM / 2006)

10/197- ICLEI South Aisa (International Council for Local Environmental Initiatives) అను సంస్థ ప్రపంచములోని వివిధ పట్టణములలో ఇంధన వాడకంపై పరిశోధనలు జరుపుచున్నది.

ఈ సంస్థ బ్రిటీష్ హై కమీషన్ వారి సహాయంతో ఒక ప్రాజెక్టును ప్రారంభించినది. నగరములలో కార్బన్ వాయువు విడుదల తగ్గించుటకు పునరుత్పాదక శక్తి మరియు ఇంధన సామర్థ్యము పెంపొందించే చర్యలు స్థానిక సంస్థల సహాయంతో చేపట్టబడుచున్నది. దీనిపై ఆసక్తి గల వివిధ నగరపాలక సంస్థల నుండి ప్రజెంటేషన్స్ కోరినది. విజయవాడ నగరపాలక సంస్థ వారు మార్చి **4**వ తేదీ **2008**న ప్రజెంటేషన్స్ న్యూ ఢిల్లీ నందు ఇచ్చినారు. న్యూ ఢిల్లీలో **6** నగరపాలక సంస్థలు పాల్గొనగా విజయవాడ నగరపాలక సంస్థ మరియు థానే నగరపాలక సంస్థ ఎంపిక అయినవి.

ఈ సంస్థ వారు విజయవాడ నగరములో ఇంధన వాడకముపై పరిశోధనచేసి రిపోర్టును సమర్పించెదరు. MOU అంగీకార ఒప్పందమును ఆ సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టరు శ్రీ ఈమని కుమార్ గారు ది.27-06-08న నగరపాలక సంస్థకు వచ్చి కమీషనర్, నగరపాలక సంస్థ, విజయవాడ వారితో అంగీకార పత్రముపై సంతకం చేసినారు. ఈ ప్రాజెక్టుపై నగరపాలక సంస్థకు ఎటువంటి ఆర్థిక భారము ఉండదు. ఈ ప్రాజెక్టు వలన ఉపయోగములు :

1. ఇంధన వాడకముపై సంపూర్ణ సమగ్ర నివేదిక తయారు చేయుట మరియు ఇంధన వాడకం మరియు కార్బన్ వాయువులపై బెంచి మార్కులు పెట్టుట.
2. VMC అవసరాల మేరకు కార్బన్ వాయు ఉత్పత్తిని తగ్గించుటకు పునరుత్పాదక మరియు సామర్థ్య వినియోగ పద్దతులతో నగర ప్రణాళికను తయారు చేయుట మరియు సంబంధిత సలహాలు, సూచనలు ఇచ్చుట.
3. ఈ నగరమునకు చెందిన పౌరులు, పాలకులు, అధికారులు మరియు ఇతర Stake Holders తో సమావేశము ఏర్పరచి పర్యావరణ పరిరక్షణ పాలసీ రూపొందించుట మరియు అవసరం మేరకు మార్పులు చేయుట.
4. ఈ నివేదిక ఆధారముగా ఇంధన పొదుపు చర్యలు చేపట్టి లబ్ధి పొందవచ్చును.
5. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకములతో ప్రాజెక్టు కార్యక్రమములను అనుసంధానము చేయుట.

పై విషయములను సమాచార నిమిత్తము కౌన్సిల్ వారి ముందు ఉంచడమైనది.

( ఆర్.సి.ఇ9-119186/2008).

శ్రీ దోనేపూడి శంకర్, 49వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు :-

**11/198-** ప్రజారోగ్యాన్ని కబలిస్తున్న పాలిథిన్ కాలుష్య భూత నివారణకు నగరంలో తగు చర్యలు గైకొనాల్సిందిగా కమీషనర్ గారిని కోరుతూ ప్రతిపాదించడమైనది.

**12/199-** నగరంలో నిబంధనల కనుగుణంగా లేని బార్ అండ్ రెస్టారెంట్లకు జారీ చేసిన ఎన్.ఓ.సి.లను రద్దు చేయవలసినదిగా కమీషనర్ గారిని కోరుతూ ప్రతిపాదించడమైనది.

శ్రీ మహదేవు అప్పాజీరావు, 38వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు :-

**13/200-** సిమ్లా మరియు ఇతర హిల్ ఏరియా సిటీస్‌లో మాదిరిగా మన విజయవాడ నగరంలో కూడా కొండ ప్రాంతాలలో ఘాట్ రోడ్లు మరియు అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ ఏర్పాటు చేయుటకు తగు చర్యలు తీసుకొన వలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**14/201-** శ్రీ నగర్ నగరంలో ఏసియన్ డెవలప్‌మెంట్ సహకారంతో నిర్మిస్తున్నటువంటి Out-fall మరియు Storm Water Drains పూర్తి కాంక్రీట్ ఐరన్‌తో మరియు పై కప్పుతో (స్లాబ్) (యు.జి.డి వలె) మరియు జంక్షన్ పాయింట్లు ఏర్పాటుచేస్తూ నిర్మిస్తున్నటువంటి డ్రైన్స్ విజయవాడ నగరంలో కూడా నిర్మించగలరని ప్రతిపాదించుచున్నాను.

**15/202-** జె.ఎన్.ఎన్.యు.ఆర్.ఎం., పథకం క్రింద మన విజయవాడ నగరంలో ఇక ముందు కొండ ప్రాంతములలో నిర్మించతలపెట్టిన మంచినీటి రిజర్వాయర్లను 38వ డివిజన్‌లో కొన్ని దశాబ్దాల క్రితం నిర్మించినటువంటి గ్రౌండ్ లెవల్ (సిమ్లాలో మనము చూసినటువంటి) రిజర్వాయర్లను నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**16/203-** భారతదేశంలో ఏకైక Pre-planned City గా ప్రసిద్ధిచెందిన చండీఘర్ పట్టణమును మరియు పట్టణము నిర్మించిన విధానమును, ఆ ప్రణాళికలను పరిశీలించుటకు మరియు అధ్యయనము చేయుటకు మన విజయవాడ నగర టౌన్ ప్లానింగ్ ముఖ్య అధికారులను చండీఘర్ నగరమునకు అధ్యయన నిమిత్తము పంపుటకు తగు చర్యలు తీసుకొనవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీ గోగుల రమణా రావు, 54వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:-

**17/204-** స్టడీ టూర్‌లో చండీఘర్ కార్పోరేషన్ సందర్శించాము. అచ్చట వి.ఎల్.టి. వసూలు చేయుట లేదు. మన కార్పోరేషన్ వి.ఎల్.టి. వసూలు చేయుచున్నది. చండీఘర్ కార్పోరేషన్‌ను ఆదర్శముగా తీసుకొని వి.ఎల్.టి. (వేకెంట్ ల్యాండ్ ట్యాక్స్) ఉపసంహరించి మన నగర ప్రజలపై పన్నుల భారం తగ్గించ వలయునని ప్రతిపాదించుచున్నాను.

18/205– ఢిల్లీ కార్పోరేషన్ వారు 850 కోట్లతో 28 అంతస్తుల భవనము నిర్మాణములో వుండగా, స్టడీ టూర్‌లో మనమందరమూ చూశాము. కార్పోరేషన్‌కు ఎంతో ఆదాయము వచ్చు అలాంటి కాంప్లెక్స్ మన నగరములో మన బడ్జెట్ అనుకూలముగా మన పరిమితులకు లోబడి నిర్మాణం చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీ అడపా శేషగిరి, 22వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు :–

19/206– మన విజయవాడ నగరపాలక సంస్థకు సంబంధించి ఉన్నది ఒక్క గెస్ట్ హౌస్. దానిలో సదుపాయములు పూర్తిగా లేవు. కావున, గెస్ట్ హౌస్‌ని రిపేర్స్ చేయించి, గెస్ట్ హౌస్‌లో ఉన్న రూమ్స్‌ని ఎ.సి. చేయించవలసినదిగా కోరుచూ ప్రతిపాదించుచున్నాను.

శ్రీ కాశీనాథ్ దోనేపూడి, 23వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు :–

20/207– నగరంలోని రాజీవ్ గృహకల్ప స్కీమ్‌లో అర్హులైన లబ్దిదారుల సమస్య పరిష్కారానికి తగు చర్యలు చేపట్టాల్సిందిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

21/208– నగరంలోని వివిధ వృత్తులపై అంటే చేతి వృత్తులపై ఆధారపడి జీవిస్తున్న రజక తదితర వృత్తిదార్లకు గుర్తింపు కార్డులిచ్చేందుకు తగు చర్యలు చేపట్టాల్సిందిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

22/209– నగరంలో హాకర్లకు గుర్తింపు కార్డులిచ్చేందుకు చర్యలు చేపట్టాల్సిందిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

23/210– నగరంలోని వివిధ ప్రాంతాల్లో వున్న వంతెనల పైనున్న ఫుట్‌పాత్‌లు పాదచారులు నడిచేందుకు వీలులేని స్థితిలో ఇబ్బందికరముగా వున్నాయి. రెయిలింగ్స్ కూడా దెబ్బతిన్న స్థితి కూడా వుంది. కావున, వంతెనల పైనున్న ఫుట్‌పాత్‌లు, రెయిలింగ్స్ రిపేర్లు చేపట్టి ప్రజలకు ఉపయోగకరంగా వుండేలా తగు చర్యలు చేపట్టాల్సిందిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

శ్రీ గోగుల రమణా రావు, 54వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన :–

24/211– అజిత్ సింగ్ నగర్ 53వ డివిజన్, 54వ డివిజన్, 55వ డివిజన్‌లలో 1 నుండి 151 బ్లాకులు కలవు. ఈ బ్లాకులలో వున్న డోర్ నెంబర్లకు మధ్యలో బ్లాకు నెంబర్లు రావలయును. ఉదాహరణకు డోర్ నెం.42-75-1, బ్లాకు నెం.1గా వుంది. అలా కాకుండా డోర్ నెం.42-40-1, బ్లాకు నెం.40గా వుంది. అన్ని డోర్ నెంబర్లకు బ్లాకు నెంబర్లు మధ్యలో వచ్చినట్లు ఏర్పాటు చేసినచో, ఆ డోర్ నెంబరు ఆ బ్లాకునుబట్టి చాలా సులభముగా గుర్తించుటకు వీలు అవుతుంది. పై విధముగా ఏర్పాటు చేయుటకు వెంటనే చర్యలు తీసుకొనవలయునని ప్రతిపాదించుచున్నాను.

శ్రీ ఉమ్మడిశెట్టి బహదూర్, 14వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు :–

25/212– 14వ డివిజన్‌లోని ఎస్.టి.పి. మూలంగా ఆ పరిసరాల ప్రజలు ఎస్.టి.పి. ద్వారా వచ్చేటటువంటి దుర్గంధం మూలంగా తీవ్ర అసౌకర్యానికి గురియగుచున్నారు మరియు ఇత్తడి, అల్యూమినియం, వెండి సామాన్లు కూడా రంగు మారుచున్నవి మరియు ఎస్.టి.పి. ద్వారా శుద్ధి చేయబడిన నీరు, కృష్ణా నదిలోనికి వదిలి వేయడం జరుగుతుంది. అలా వదిలి వేయబడిన నీరు తూర్పు వైపుగా ప్రవహించవలసి ఉన్నది. కానీ యనమలకుదురు గ్రామాల వారు నీరు పారుదల కాకుండా అడ్డకట్ట వేయడం వలన నీరు నిలబడి తీవ్ర వాసన మరియు దోమలు ప్రభలుచున్నవి. పైన చెప్పబడిన ఇన్ని అసౌకర్యములతో ఆ చుట్టు ప్రాంత ప్రజలు నానా అవస్థలు పడుచున్నందున ఇప్పుడున్న ఎస్.టి.పి.కి విజయవాడ నగరంలోని కొత్తగా మరియే ప్రాంతములలోని యు.జి.డి. సంప్-కమ్-పంపింగ్ మెయిన్‌ల ద్వారా వచ్చే మురుగు నీటిని సరఫరా చేయరాదని మరియు ఇప్పుడున్న ఎస్.టి.పి.సామర్థ్యాన్ని (పెంచరాదని ప్రతిపాదించడమైనది).

శ్రీ బి.హెచ్.ఎస్.వి. జానారెడ్డి, 56వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన :–

26/213– రాజీవ్ గృహ కల్ప పథకం ద్వారా 1500 మంది లబ్దిదారులను ఎంపికచేసి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ, కృష్ణా జిల్లా, మచిలీపట్నం వారి పేరు మీద రూ.1000/-లు డి.డి. రూపంలో చెల్లించటం జరిగినది. రాజీవ్ గృహ కల్ప నిర్మాణ బాధ్యతలు కార్పోరేషన్ వార్కి అప్పగించడమైనది. కనుక వెంటనే 1500 మందికి గృహములు నిర్మించి ఎలాట్‌మెంట్ పత్రములు యివ్వవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

<u>శ్రీ ఉమ్మడిశెట్టి బహదూర్, 14వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు</u> :-

**27/214**- 14వ డివిజన్‌లోని గీతా నగర్ బాలాజీ నగర్ కరకట్ట ప్రక్కన వున్న రోడ్డు నందు వీధి లైట్లు లేక ఆ పరిసర ప్రాంత ప్రజలు రాత్రులందు చాలా ఇబ్బందులు పడుచున్నందున సదరు ప్రాంతము నందు ఎలక్ట్రికల్ స్తంభములు వేసి వీధి లైట్లు వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**28/215**- విజయవాడ నగరములో 14వ డివిజన్ చాలా వెనుకబడిన ప్రాంతం. 14వ డివిజన్‌లోని గీతా నగర్ అడ్డకట్ట దగ్గర నుండి యనమలకుదురు కొండ వరకు కృష్ణా నదికి కరకట్ట లేకపోవుట వలన, సంవత్సరములో మూడుసార్లు ఆ ప్రాంతమంతా వరద ముంపుకు గురిఅవుచున్నది. వరదలు వచ్చినప్పుడు ఆ ప్రాంతమంతా కొన్ని రోజులపాటు నీటితో మునుగుట మూలముగా రోడ్లు, డ్రైన్లు పూర్తిగా దెబ్బతిని పోయినవి. ముఖ్యంగా పోలీసు కాలనీ, గంగానమ్మ గుడి ప్రాంతం, నీలవేణి రోడ్డు శివశంకర రోడ్డు, వి.యం.రంగా రోడ్డు, సాయిరామ్ స్ట్రీట్, యర్రపోతు వారి రోడ్డు, ఆళ్ళవల్లారావు రోడ్డు, ఎస్.ఆర్.కె.ఎం. పబ్లిక్ స్కూలు రోడ్డు, అయ్యప్ప రోడ్డు, ఎన్.రఘు రోడ్డు, గులాబి తోట, పరిసరాల ప్రాంతాలు పూర్తిగా దెబ్బతిన్నందున పై ప్రాంతం మొత్తం వరద ముంపునకు గురయ్యే ప్రాంతం అయినందున, సదరు ప్రాంతాన్ని బి.ఎస్.యు.పి.లో చేర్చించి అభివృద్ధి చేయుటకు ప్రతిపాదన.

<u>శ్రీ బి.హెచ్.ఎస్.వి. జానారెడ్డి, 56వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన</u> :-

**29/216**- ప్రకాష్ నగర్ సెంటర్ నూజివీడు వెళ్ళు మెయిన్ రోడ్డు పోలీసు స్టేషన్ దగ్గర, చేపలు విక్రయం, మాంస విక్రయం పబ్లిక్ ప్లేస్‌లో కటింగ్‌చేసి విక్రయం చేయుట జరుగుచున్నది. అందువలన ప్రజలు అనారోగ్యానికి గురవుచున్నారు. ఆ సెంటరులో దుకాణ సముదాయము ఏర్పాటుచేసినచో కార్పొరేషన్‌కు ఆదాయము వచ్చును. ఫిష్ మార్కెట్‌లాగా దుకాణములు ఏర్పాటుచేసి ప్రజల ఆరోగ్యములు కాపాడవలయునని ప్రతిపాదించుచున్నాను.

<u>శ్రీ అడపా శేషగిరి, 22వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన</u> :-

**30/217**- కృష్ణలంక రాణిగారి తోట ప్రాంతంలో గల కమ్యూనిటీ హాలులో ఇ-సేవా కేంద్రం ఏర్పాటుకు చాలా రోజుల క్రిందట పూర్తి అయిపోయినది అని చెప్పియున్నారు. కానీ ఈ రోజు వరకు కూడా ఆ ఇ-సేవా కేంద్రం ఏర్పాటుకు తగు చర్యలు తీసుకొనలేదు. కావున, తగు చర్యలు తీసుకొనవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

<u>శ్రీ కాశీనాధ్ దోనేపూడి, 23వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు</u> :-

**31/218**- నగరంలోని వివిధ కూడళ్ళలో ప్రమాదాల నివారణకు, ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు సక్రమ చర్యలు చేపట్టకపోవడంతో మరణాలు సంభవిస్తున్నాయి. కుటుంబాలు అనాధలుగా మిగులుతున్నాయి. అయిదవ నెంబర్ జాతీయ రహదారి పై నుండి నిత్యం వందల సంఖ్యలో వాహనాలు, విద్యార్థినీ విద్యార్థులు, ప్రజలు ప్రయాణంచేస్తూ, ఆయా కూడళ్ళను దాటాల్సి వస్తోంది. అందువలన ఆయా కూడళ్ళ వద్ద అనగా బందరు లాకుల జంక్షన్, ఫైర్ స్టేషన్ సెంటర్, అమెరికన్ హాస్పిటల్ వంతెన, పశువుల హాస్పిటల్ వంతెన (నేతాజీ బ్రిడ్జి), రామలింగేశ్వర్ నగర్ స్క్రూ బ్రిడ్జి జంక్షన్ తదితర జంక్షన్‌లలో బ్లింకర్లు, సిగ్నల్ లైట్లు ఏర్పాటు చేసేందుకు తక్షణం తగు చర్యలు చేపట్టాల్సిందిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

<u>శ్రీ దాసరి దాస్ ప్రకాష్, 16వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు</u> :-

**32/219**- కృష్ణలంక జాతీయ రహదారిపై ట్రాఫిక్ రద్దీ విపరీతంగా పెరగటంతో కృష్ణలంక పడమర ప్రాంతవాసులు, భ్రమరాంబపురం వాసులు రోడ్డు దాటేందుకు భయపడుతున్నారు. కనుక రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు గాను స్థానిక సత్యం గారి హోటల్ సమీపంలో జాతీయ రహదారిపై ''ట్రాఫిక్ సిగ్నల్స్'' ఏర్పాటు చేయు నిమిత్తం కార్పోరేషన్ కౌన్సిల్ తీర్మానముచేసి, సంబంధిత పోలీసు అధికారులకు సూచించాలని ప్రతిపాదించుచున్నాను.

**33/220**- కృష్ణలంక జాతీయ రహదారిపై విపరీతంగా ట్రాఫిక్ రద్దీ పెరిగిన కారణంగా తరచుగా యాక్సిడెంట్లు జరుగుతున్నాయి. దీని వలన సంబంధిత ప్రజలు భయాందోళనలు చెందుతున్నారు. కనుక ప్రజలు సురక్షితంగా రోడ్డు దాటేందుకు వీలుగా ఫీడర్ రోడ్డును, కృష్ణలంక ఫైర్ స్టేషన్ ప్రక్కనున్న వంతెనను అనుసంధానంచేస్తూ ''ఫుట్ బ్రిడ్జి'' నిర్మించాలని ప్రతిపాదించుచున్నాను.

34/221– సుమారు 50 వేల మందికి పైగా నివాసముంటున్న కృష్ణలంక – చలసాని నగర్ (రాణి గారితోట) తోపాటు పరిసర ప్రాంతాల ప్రజలు వృత్తిపరమైన పనులకు వెళ్ళాలనా, విద్యార్థులు విద్యాలయాలకు వెళ్ళాలన్నా కృష్ణలంక జాతీయ రహదారిని దాటవలసిన పరిస్థితి తప్పనిసరైంది. జాతీయ రహదారిపై భారీ వాహనాలతో కూడిన ట్రాఫిక్ రద్దీ విపరీతంగా పెరుగుతుండటంతో తరచుగా యాక్సిడెంట్లు జరుగుతున్నాయి. కావున, ప్రమాదాలను నివారించి, ట్రాఫిక్ రద్దీని అధిగమించేందుకు, ప్రజల భద్రతరీత్యా ''ఫీడర్ రోడ్డును, నేతాజీ సుభాస్ చంద్రబోస్ బ్రిడ్జిని అనుసంధానంచేస్తూ ''ఫుట్ బ్రిడ్జి'' నిర్మించాలని ప్రతిపాదించుచున్నాను.

<u>శ్రీ కాశీనాథ్ దోనేపూడి, 23వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన</u> :–

35/222– నగరంలో విపత్కర పరిస్థితులేర్పడి ప్రాణ నష్టం జరిగిన లేక జరుగుచున్న సందర్భములో తక్షణ చర్యలు చేపట్టేందుకు, సహాయ కార్యక్రమాల నిర్వహణకు 'రెస్క్యూ టీమ్'లు ఏర్పర్చేందుకు తగు చర్యలు చేపట్టాల్సిందిగా కోరూతూ ప్రతిపాదించడమైనది.

<u>శ్రీ గోగుల రమణారావు, 54వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు</u> :–

36/223– అజిత్ సింగ్ నగర్, ప్రకాష్ నగర్, శాంతి నగర్ ప్రాంతములో డ్వాక్రా గ్రూపులు ఎక్కువగా వున్నవి. ఇంకా కొత్త గ్రూపులు ఏర్పడుచున్నవి. ముఖ్యముగా ఈ ప్రాంతములో పేద, మధ్య తరగతి మహిళలకు అందుబాటులో వుండే విధముగా మహిళల కోసం ప్రత్యేకముగా ఒక బ్యాంక్‌ని ఏర్పాటు చేయవలసినదిగా మన జిల్లా కలెక్టరు గారికి తీర్మానముచేసి పంపవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

37/224– రాజీవ్ నగర్ ప్రాధమిక ఆరోగ్య కేంద్రములో ప్రతి రోజు 100 నుండి 200 మంది ప్రజల ఆరోగ్యం బాగాలేక హాస్పిటల్‌కు వచ్చుచున్నారు. ఒక డాక్టరు గారు మాత్రమే వున్నారు. ప్రజలు చాలా యిబ్బందులుపడుచున్నారు. కనుక ఒక గైనకాలజిస్టు మహిళా డాక్టరును మరియు జనరల్ డాక్టరు గారిని నియమించవలసినదిగా ప్రతిపాదించు చున్నాను.

<u>శ్రీ పి.గౌతమ్ రెడ్డి, 44వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన</u> :–

38/225– రాష్ట్ర ప్రభుత్వ నిబంధనల మేరకు మన నగరపాలక సంస్థలో పనిచేయుచున్న Full-Time & Part-time Contingent వర్కర్లకు జీతాలు ఇవ్వవలసినదిగా కోరుచూ ప్రతిపాదించడమైనది.

<u>శ్రీమతి కోనేరు రమాదేవి, 9వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన</u> :–

39/226– 9వ డివిజన్‌లోని రైతు బజారు వద్ద సైకిల్ స్టాండు కార్పొరేషన్ వేసిన రోడ్డుపై పెట్టి, ఆ సైకిల్ స్టాండుపై వచ్చు ఆదాయము మాత్రము రైతు బజారు వారు తీసుకొనుట జరుగుచున్నది. కనుక దీనిపై చర్చించి ఆ ఆదాయము కార్పొరేషన్‌కి వచ్చునట్లుగా తీర్మానము చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

<u>శ్రీ గోగుల రమణా రావు, 54వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన</u> :–

40/227– అజిత్‌సింగ్ నగర్ ఫ్లై ఓవర్ బ్రిడ్జి కింద నుంచి రామకృష్ణాపురం వెళ్ళుటకు రహదారి ఏర్పాటుకు గత కమీషనర్ శ్రీ గుల్జార్ గారు కృషిచేసి రబ్బిష్ తోలించటం జరిగినది. కానీ ఇంత వరకు రహదారి ఏర్పాటు జరుగలేదు. కనుక ఆ ప్రాంతములో గల 2 లక్షల జనాబాను దృష్టిలో వుంచుకుని వెంటనే తగు చర్యలు తీసుకొనుటకు తీర్మానముచేసి, మన పార్లమెంటు సభ్యులు శ్రీ లగడపాటి రాజగోపాల్ గారికి, శాసన సభ్యులు శ్రీ నాసర్ వలి గార్కి, రైల్వే డి.ఆర్.ఎం. గార్కి ప్రతిపాదనను పంపవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

<u>శ్రీ బోయి సత్యబాబు, 37వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు</u> :–

41/228– షేక్ రాజా సాహేబ్ ప్రసూతి హాస్పిటల్‌లో ఉన్న దంత వైద్యశాలలో వైద్య సదుపాయం కొరకు ఇన్‌ట్రారల్ కెమేరా, డిస్ ప్లే ఏర్పాటు చేయవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

42/229– విజయవాడ 37వ డివిజన్‌లో వున్న షేక్ రాజా సాహేబ్ ప్రసూతి వైద్యశాల నందు చిన్న పిల్లల డాక్టర్స్‌ను నియమించాలని ప్రతిపాదించడమైనది.

శ్రీమతి మురిపాల సత్యవతి, 58వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు :-

43/230- 58వ డివిజన్ కొత్త రాజీవ్ నగర్‌లో లహరి స్కూలు ప్రాంతంలో కరెంట్ స్తంభాలు చాలా దూరంగా ఉండుట వలన కరెంట్ వైర్లు క్రిందకు వేలాడుచున్నవి. కావున మధ్య మధ్యలో కొత్త కరెంట్ స్తంభాలు మరియు లైట్లు ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించటమైనది.

44/231- 58వ డివిజన్ డాక్టర్స్ కాలనీలో మూడవ వైరు లేకపోవడం స్థానిక ప్రజల గృహాలకు కరెంట్ కనెక్షన్ కొరకు ఇబ్బందులు ఎదుర్కొనుచున్నారు. కావున, కరెంట్ మూడవ వైరు కూడా ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించటమైనది.

శ్రీమతి పెన్మెత్స దుర్గా భవాని, 53వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు :-

45/232- నగరంలో వందలాది మంది చెప్పుల తయారీ కార్మికులు స్వంతంగా చెప్పులు తయారు చేసుకొని అమ్ముకునే స్థావరం లేక వివిధ సంస్థలలో కూలీలుగా పనిచేస్తూ చాలీ చాలని ఆదాయాలతో కుటుంబాలను నడుపుతూ జీవనం సాగిస్తున్నారు. నగరంలో ఎక్కడా చెప్పుల తయారీదారులకు ''మ్యాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్'' లేదు. కావున సింగ్ నగర్ 53వ డివిజన్ పరిధిలోని ఫ్లై ఓవర్ బ్రిడ్జి క్రింద మరియు బ్రిడ్జి ప్రక్కన గల ఖాళీ స్థలంలో వ్యాపార సముదాయములను నిర్మించి చెప్పుల కార్మికులకు ఆ సముదాయములను కేటాయించవలసినదిగా ప్రతిపాదించడ మైనది.

46/233- ఇటీవల కాలములో నగరంలో మహిళలు, విద్యార్థినులపై దాడులు, టీజింగ్‌లు హత్యలులాంటివి పెరుగుతున్నాయి. వాటి వలన మహిళలలో ఆత్మన్యూన్యతా భావం పెరిగి, సమర్థతపై నమ్మకం సన్నగిల్లుతోంది. కనుక మహిళలు - విద్యార్థినులలో ఆత్మన్యూన్యతా భావాన్ని పోగొట్టి, ఆత్మస్థైర్యాన్ని పెంచే శిక్షణ ఇచ్చేందుకు అవసరమైన చర్యలు తీసుకోవలసిందిగా, ~~ఈ~~ శిక్షణ మన నగరపాలక సంస్థ పాఠశాలలలో, స్టేడియంలలో క్లాసులు నిర్వహించగలందులకు తగిన చర్యలు తీసుకోవలసిందిగా ప్రతిపాదన.

శ్రీమతి కోగంటి విమల కుమారి, 13వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన :-

47/234- 13వ డివిజన్‌లోని రోడ్లు అస్తవ్యస్తముగా వున్నాయి. వాటిలో కొన్ని 1) గుప్తా కళ్యాణ మండపము నుండి నలందా రోడ్డు, 2) టిక్కిల్ రోడ్డులోని శ్యామ్ నగర్ ఏరియా రోడ్స్, 3) బందరు రోడ్డులోని స్వీట్ మ్యాజిక్ నుండి ఫకీర్ గూడెం వరకు బి.టి. రోడ్డు, 4) చంద్రమౌళీపురంలో కాలనీ రోడ్లు, 5) బృంధావన్ కాలనీ ఏరియాలోని రోడ్లు, 6) యస్.బి.ఐ. కాలనీ ఏరియాలోని రోడ్లను యుద్ధ ప్రాతిపదికన వేయించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీ ఖాధర్, 27వ వార్డు; శ్రీ బుద్దా జగన్నాధం, 25వ వార్డు; శ్రీ ఎస్.పి.గ్రిటన్, 18వ వార్డు మరియు శ్రీ మహదేవు అప్పాజీ రావు, 38వ వార్డు మెంబర్ గార్లచే ప్రవేశపెట్టబడిన ప్రతిపాదన :-

48/235- విజయవాడ నగరంలో ముఖ్యమైన పర్యాటక కేంద్రమైన భవానీ ద్వీపంనకు 27వ డివిజన్‌లో భవానీ ఘాట్ నుండి భవానీ ద్వీపమునకు ''ఫుట్ బ్రిడ్జి'' నిర్మించి విజయవాడ నగరంలో వున్న ప్రజానీకానికి మరియు పర్యాటకులకు భవానీ ద్వీపమును అందుబాటులోకి తీసుకువచ్చి, భవానీ ద్వీపమును మరింత అభివృద్ధిపరచుటకు తగు చర్యలు తీసుకోవలసినదిగా సంబంధిత శాఖకు ప్రతిపాదన చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాము.

శ్రీ మహదేవు అప్పాజీరావు, 38వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన :-

49/236- విజయవాడ నగరంలో ముఖ్యమైన వాణిజ్య సముదాయమైన ఒన్ టౌన్ ప్రాంతములో తీవ్రమైన పార్కింగ్ సమస్య కలదు. ఈ యొక్క పార్కింగ్ సమస్యను తీర్చుటకు నగరంలో ట్రాఫిక్ సమస్య తీవ్రంగా వున్న కెనాల్ రోడ్డు ప్రాంతంలో, కెనాల్ రోడ్డు నందు రథం సెంటర్ నుండి వినాయకుడి గుడి వరకు కృష్ణా నది కాలువ మీదకు వంతెన (పార్కింగ్‌కు అనువుగా ఉండేటట్లు) నిర్మించుటకు తగు చర్యలు తీసుకోవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీ బుద్దా జగన్నాథం, 25వ వార్డు మెంబర్ మరియు శ్రీ మహదేవు అప్పాజీరావు, 38వ వార్డు మెంబర్ గార్లచే ప్రవేశపెట్టబడిన ప్రతిపాదన :-

50/237- విజయవాడ ఒన్ టౌన్ ప్రాంతము నందు గల గాంధీజీ మున్సిపల్ స్కూలు నందు (విద్యార్థులకు క్రీడా స్ఫూర్తి పెరిగే విధంగా) ''క్రికెట్ నెట్ ప్రాక్టీస్'' కొరకు స్థలము కేటాయించమని చాలా మంది ఒన్ టౌన్ ప్రాంతమునకు చెందిన విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు కోరుచున్నారు. ''క్రికెట్ నెట్ ప్రాక్టీస్'' కొరకు చాలా మంది క్రీడాకారులు వేకువ జామున క్రికెట్ కిట్‌ను మోసుకుంటూ ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియం వరకు వెళుతూ ఉంటారు. కావున విద్యార్థుల కోరిక మేరకు ఒన్ టౌన్ ప్రాంతము నందు గల ''గాంధీజీ మున్సిపల్ హైస్కూల్'' నందు ''క్రికెట్ నెట్ ప్రాక్టీస్'' కొరకు ఒక ప్రక్కగా స్థలము నందు ఏర్పాటు చేయగలరని ప్రతిపాదించుచున్నాము.

శ్రీమతి పెన్మెత్స దుర్గా భవాని, 53వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన :-

51/238- నగరంలోని మహిళలు తమ ఆర్థిక స్వావలంభనకై జీవనోపాధిని పొందేందుకై పొదుపు సంఘాలను ఏర్పాటు చేసుకోవడానికి ముందుకు వచ్చి నగరపాలక సంస్థ సహకారంతో అన్ని ఏర్పాట్లు చేసుకున్నప్పటికీ, బ్యాంక్‌లు ఎకౌంట్ ప్రారంభించడానికి ఒప్పుకోవడం లేదనే కారణంగా ఏర్పాటు చేయబడిన సంఘాలన్నీ నిరుపయోగంగా మారే ఇబ్బందికరమైన పరిస్థితి నెలకొని వుంది. కావున, మహిళలు ఏర్పాటు చేసుకున్న పొదుపు సంఘాలకు వెంటనే బ్యాంక్ ఎకౌంట్స్ తెరిపించేందుకు చర్యలు తీసుకోవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీమతి సుకమంచి శైలజ, 34వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన :-

52/239- నగరంలో ఎంతో కాలంగా రోడ్ల ప్రక్కన చిరు వ్యాపారాలు చేసుకొంటూ జీవనం గడుపుతున్న పేద ప్రజలపై ఇటీవల చిరు వ్యాపారులపై సంబంధిత శానిటరీ ఇన్‌స్పెక్టర్‌లు, టౌన్ ప్లానింగ్ శాఖ వారు వ్యాపారం చేయనీయకుండా ఇబ్బందులకు గురి చేయడం సరి అయినది కాదు. చిరు వ్యాపారులు చేసుకొనే వారిపై వేధింపులను నిలుపుదల చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీమతి చెన్నూరి సుభాషిణి, 36వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన :-

53/240- విజయవాడ నగరపాలక సంస్థ నమోదు చేయబడిన డ్వాక్రా, మహిళా పొదుపు సంఘాలన్నింటికీ పొదుపు 6 నెలలు పూర్తి చేయగానే ప్రతి సంఘానికి వెంటనే పావలా వడ్డీకి లింకేజి ఋణ సదుపాయాలు కల్పించుటకు బ్యాంకింగ్ అధికారులతో మాట్లాడి తగు చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

శ్రీ చిగురుపాటి బాబూరావు, 55వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు :-

54/241- సీలింగ్ భూముల క్రమబద్దీకరణకు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జి.ఓ. నెం.747 వలన పేద మధ్య తరగతి ప్రజలపై విపరీతమైన భారంపడుచున్నందున, క్రమబద్దీకరణ ఫీజుల రేట్లు తగ్గించాలని మరియు 200 చదరపు గజాలలోపు స్థలాలు క్రమబద్దీకరణ ఉచితంగా చేయుటకు జి.ఓ. నెం.747లో మార్పులు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ ప్రతిపాదించడమైనది.

55/242- విజయవాడ నగరంలోని పేదవారందరికీ మంచినీటి కుళాయి కనెక్షన్లు రోడ్డు కటింగ్ ఛార్జీలతో కలుపుకొని కేవలం రూ.200/-లకు యివ్వాలని రాష్ట్ర ప్రభుత్వం జి.ఓ. యిచ్చినట్లుగానే, నగరంలోని పేదలందరికీ భూగర్భ డ్రైనేజి కనెక్షన్లు కూడా కేవలం రూ.200/-లకు కనెక్షన్లు యివ్వాలని రోడ్డు కటింగ్ ఛార్జీ రద్దుపర్చాలని మరియు పేదలందరికీ మంచినీటి కుళాయి నెల ఛార్జీల వసూలు పూర్తిగా రద్దుపరచే విధంగా రాష్ట్ర ప్రభుత్వం తగు ఉత్తర్వులు యివ్వాలని ప్రభుత్వాన్ని కోరుతూ ప్రతిపాదించడమైనది.

56/243- రాష్ట్ర ప్రభుత్వ పౌర సరఫరా కేంద్రాల నుండి రేషన్ కార్డులకిచ్చే బియ్యం కూపన్లు, కిరోసిన్ తదితర కూపన్లు 3 సంవత్సరాలకు ఉపయోగపడు విధంగా యివ్వాలని, రద్దుపరచిన కిరోసిన్ కోటా సప్లయిని పునరుద్దరించాలని, అర్హులైన పేదలందరికీ తెలుపు రేషన్ కార్డులు వెంటనే యివ్వాలని, ఐరిష్ లేదనే పేరుతో నిలిపి వేసిన రేషన్ కార్డుల ప్రక్రియ ఉపసంహరించి, అర్హులైన అందరికీ కార్డులు సప్లయి చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ ప్రతిపాదించడమైనది.

శ్రీమతి కొప్పురపు శ్రీదేవి, 59వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు :-

57/244- విజయవాడ నగరంలోని వాంబే కాలనీలో పునరావాసం కల్పించుటకు నిర్మించిన గృహాలు మరమ్మత్తుకు గురిఅయినందున, రాష్ట్ర ప్రభుత్వం మరమ్మత్తుల కొరకు శాంక్షన్ చేసిన నిధులను గృహ యజమానులు స్వయంగా మరమ్మత్తులు చేపట్టే విధంగా లబ్దిదారులకి పైకం యిచ్చే విధంగా తగు చర్యలు చేపట్టవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

58/245- విజయవాడ సింగ్ నగర్ వాంబే కాలనీ ప్రజల రాకపోకల కొరకు రైల్వే లైన్లు క్రాసింగ్ చేయుటకు ప్రజల సౌకర్యార్థం గేట్లు ఏర్పాటు చేయాలని, వాంబే కాలనీ సరిహద్దు వద్ద రైల్వే సబ్-స్టేషన్ ఏర్పాటుచేసి, రైళ్ళు ఆగునట్లు తగు చర్యలు చేపట్టే విధంగా యస్.సి. రైల్వే అధికారులను, కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ ప్రతిపాదించడమైనది.

59/246- విజయవాడ నగరంలో పాడైన రోడ్లను యుద్ధ ప్రాతిపదికన మరమ్మత్తులు చేపట్టుటకు కేటాయించిన ప్రత్యేక నిధులతో నగరంలోని అన్ని డివిజన్లలో పాడైన రోడ్లను తగిన రిపేర్లు చేపట్టి త్వరగా పూర్తి చేయవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

శ్రీ డి.వి.రమణ బాబు, 31వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన :-

60/247- 30, 31 మరియు 32 డివిజన్ల కొండ ప్రాంతాల నుండి వచ్చే మురుగునీరు, వర్షపు నీరుతోపాటు చెత్తా చెదారముతో కె.యల్.రావు నగర్ వద్ద ప్రారంభమైన పెద్ద కచ్చా అవుట్ ఫాల్ డ్రైయిన్, పాల ప్రాజెక్టు వెనక భాగము వరకు విస్తరించి బుడమేరులోకి వస్తున్నది. సదరు కచ్చా డ్రైయిన్ ప్రతినిత్యం చెత్తా చెదారముతో నిండిపోయి మురుగునీటి ప్రవాహము జరగక దోమలకు నిలయంగా మారి, పల్లపు ప్రాంతాలు కూడా మునిగిపోతున్న దుస్థితి నెలకొని ఉన్నందున ఒక కోటి తొంబై ఆరు లక్షల రూపాయలతో సి.సి. డ్రైయిన్‌గా నిర్మించు నిమిత్తం అంచనాలు తయారు కాబడి, రైల్వే శాఖ అధికారుల అభ్యంతరము కారణముగా గత సంవత్సర కాలము నుండి టెండరు స్టేజిలో ఆగిపోయి ఉన్నది. కావున, కె.యల్.రావు నగర్ కచ్చా అవుట్ ఫాల్ డ్రైయిన్‌ను సి.సి. డ్రైయిన్‌గా నిర్మించు నిమిత్తం రైల్వే అధికారులతో చర్చించి, త్వరితగతిన ప్రారంభించుటకు ప్రతిపాదించుచున్నాను.

శ్రీ ఉమ్మడిశెట్టి బహదూర్, 14వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు :-

61/248- విజయవాడ నగరములో వృద్ధుల, వితంతు వికలాంగుల పెన్షన్ దరఖాస్తు చేసుకొన్నటువంటి లబ్దిదారులకు పెన్షన్లు మంజూరు అయిన సందర్భములో లబ్దిదారుల పాస్ పుస్తకములందు అడ్రస్సులు, పేర్లు( ఇంటి పేర్లు) సరిగా ఉండుట లేదు. ముఖ్యంగా ఒక డివిజన్ వారి పేర్లు మరొక డివిజన్లో రావడం ఎక్కువగా జరుగుతుంది. అలా జరగడం వలన లబ్దిదారులకు సమాచారం అందక చాలా మంది పెన్షన్లు రద్దు అగుట జరుగుచున్నందున లబ్దిదారుల అడ్రస్సులు, పేర్లు, డివిజన్ల సంఖ్యలు సక్రమంగా ఉండేటట్లు తగు చర్యలు తీసుకోవలసినదిగా ప్రతిపాదించడమైనది.

62/249- విజయవాడ నగరంలోని ప్రతి డివిజన్ నందు చెట్లు నాటుటకు ఇంత వరకు ట్రీ గార్డులు సరఫరా చేయలేదు. మొక్కలు నాటుటకు అనువైన మాసాలు జులై, ఆగష్టు వర్షా కాలం సెప్టెంబరు, అక్టోబరు మాసాలలో ముగుస్తున్నందున త్వరగా ట్రీ గార్డులు సరఫరా చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

63/250- కృష్ణలంక యన్.హెచ్.-5 కనకదుర్గమ్మ వారధి అంటే నేతాజీ సుభాష్ చంద్రబోసు వంతెన దగ్గర నుంచి బెంజి కంపెనీకి వెళ్ళే మార్గం ( బెంజి సర్కిల్ వరకు) వాహనములు ఎక్కువ స్పీడుతో సుమారు 100 కిలోమీటర్లు స్పీడుతో నడుపుట వలన అనేక యాక్సిడెంట్లు జరిగి, మరణాలు సంభవించుట మరియు వికలాంగులు అగుట జరిగినది. పట్టణాలలో 'వాహనాల స్పీడు 24 కి.మీ. కంటే ఎక్కువ నడుపరాదు' అనే నిబంధనలు ఉన్నప్పటికీ ఆచరణలో విఫలమవుతున్న కారణంగా ఈ క్రింద పేర్కొన్న ప్రాంతాలలో సిగ్నల్ లైట్లు వేయవలసినదిగా ది.29-3-2006 కౌన్సిల్ తీర్మానము నెంబరు: 29/384 ఆమోదించిన ఒక్క ప్రాంతంలో మాత్రమే అంటే పడమటలంక నుంచి ఫకీర్‌గూడెం వెళ్ళే క్రాస్ నందు మాత్రమే సిగ్నల్స్‌వేసి మిగతా ఈ క్రింద పేర్కొనబడిన

ప్రాంతాలలో వేయనందున తక్షణం ఈ క్రింద పేర్కొన్న ప్రాంతాలలో కూడా సిగ్నల్స్ వేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

1. నేతాజీ సుభాష్ చంద్రబోస్ వంతెన దగ్గర.
2. గీతా నగర్ అడ్డ కట్ట దగ్గర.
3. రామలింగేశ్వర నగర్ స్క్రూ బ్రిడ్జి దగ్గర.

64/251- 14వ డివిజన్ నందు వాటర్ డిస్ట్రిబ్యూషన్ లైన్ కొరకు డివిజన్ అంతా పైపు లైన్లు వేసినారు. సదరు పైపు లైన్ల వెంట చాలా చోట్ల మట్టి ఎత్తకుండా వదిలివేయడం వలన ఆ మట్టి వర్షాలకు కరిగి సైడు డ్రెయిన్ల నందు మరియు బి.టి. రోడ్ల నందు పడి రోడ్లన్నీ బురదమయమౌతున్నందున, ముఖ్యంగా ఈ పరిస్థితి 10 యం.జి.డి. ప్లాంటు రోడ్డు నుండి రజిత్ భార్గవ్ రోడ్డు వరకు మధ్య ఉన్న 20 రోడ్డులలో అధికముగా ఉన్నందున, తక్షణం ఆయా రోడ్ల నందు ఎత్తుగా ఉన్న చోట మట్టి తొలగించుట, పల్లంగా ఉన్నచోట పూడ్చుట చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

65/252- 14వ డివిజన్ రామలింగేశ్వర నగర్ మెయిన్ రోడ్డు ద్వారా ఐడియా వారు ఒ.ఎఫ్.సి. కేబుల్ మరియు వాటర్ డిస్ట్రిబ్యూషన్ లైన్ కొరకు రోడ్డు పొడవునా త్రవ్వి పూడ్చడం వలన వర్షానికి మట్టి కుంగి రోడ్డు పొడవునా గుంటలు పడినవి మరియు ప్రతి రోడ్డు ర్యాంపుల నందు గుంటలు ఉండుట మూలముగా ప్రజల రాకపోకలకు చాలా ఇబ్బందిగా ఉండి వాహనచోదకులు పడిపోవుచున్నారు. రోడ్డు పొడవునా ఉన్న ఎత్తు పల్లాలను సెక్షనింగ్ చేసి, రోడ్ల మొదటిలో బి.టి. ప్యాచ్‌లు వేయగలరు.

66/253- 14వ డివిజన్‌లోని రజిత్ భార్గవ్ రోడ్డు నుండి మున్సిపల్ లిమిట్స్ వరకు వాటర్ డిస్ట్రిబ్యూషన్ లైను కొరకు వర్కు ఆర్డర్ ఇచ్చి మరియు భూమి పూజచేసి ది.17-8-2008 నాటికి మూడు నెలలు పూర్తి అవుతుంది. ఇంత వరకు పనులు మొదలు పెట్టలేదు. ఈనాడు కాలనీ పరిసరాల ప్రజలు మంచినీటి కొరకు సుదూర ప్రాంతాలకు వెళ్ళి మంచినీరు (త్రాగు నీరు) తీసుకొనిరావలసి వస్తుంది. కనుక వెంటనే పనులు మొదలుపెట్టి డివిజన్‌లో ఉన్న మంచినీటి సమస్యను పరిష్కరించగలరు.

శ్రీ బోయి సత్యబాబు, 37వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన :-

67/254- విజయవాడ నగరంలోని కొండ ప్రాంతాలకు సంబంధించిన డివిజన్లలో రిటైనింగ్ వాల్స్, మెట్లు, సైడు డ్రెన్లు నిర్మాణం చేయుటకు అవసరమైన ప్రత్యేక గ్రాంటు కేటాయించి, అవసరమైన ప్రతి డివిజన్ నందు రిటైనింగ్ వాల్స్, మెట్లు, సైడు డ్రెన్లు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయుటకు తగిన చర్యలు చేపట్టాలని ప్రతిపాదించడమైనది.

శ్రీ మహదేవు అప్పాజీ రావు, 38వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన :-

68/255- నగరపాలక సంస్థకు చెందిన హెడ్ వాటర్ వర్క్సు నందు మరియు విజయవాడ నగరంలో ఉన్న అన్ని బూస్టర్ పంప్ హౌసుల నందు జనరేటర్స్ ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీ అబ్దుల్ ఖాదర్, 27వ వార్డు మరియు శ్రీ మహదేవు అప్పాజీరావు, 38వ వార్డు మెంబర్ గార్ల ప్రతిపాదన :-

69/256- అనేక సంవత్సరములుగా భవానీపురం నందు గల ''లారీ స్టాండు'' ఆకస్మికముగా నిలుపుదల చేయుటము వలన భవానీపురం, విద్యాధరపురం ప్రాంతాలలో అనేక ప్రధాన రహదారులపైన, అంతర్గత రహదారులపైన రోజుల తరబడి లారీలను నిలిపి ఉంచటం వలన ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురి అవటమే కాకుండా రహదారులన్నీ పాడై పోవుచున్నవి. సదరు లారీ స్టాండుకు సంబంధించిన స్థలమును బి.ఆర్.టి.ఎస్., ప్రాజెక్టుకు ఉపయోగించాలని ప్రాజెక్టు రిపోర్టునందు పేర్కొనడం జరిగినది. అయితే స్థానికంగా నివసిస్తున్న ప్రజలు అధిక శాతం ట్రాన్స్‌పోర్టు రంగానికి సంబంధించిన పనులు చేసుకొంటూ జీవనం సాగిస్తున్నారు. పై విషయములను దృష్టిలో పెట్టకొని తాత్కాలికంగానైనా లారీ స్టాండును పునఃప్రారంభించి కార్పోరేషన్ పరంగా నిర్వహించుటకు తక్షణ చర్యలు తీసుకొనవలసినదిగా ప్రతిపాదించుచున్నాము.

శ్రీ మహదేవు అప్పాజీరావు, 38వ వార్డు మరియు శ్రీ ఖాదర్, 27వ వార్డు మెంబర్ గార్లచే ప్రవేశపెట్టబడిన ప్రతిపాదన :-

70/257- విజయవాడ నగరంలో కొండ ప్రాంతముల యందు అనేకచోట్ల రిటైనింగ్ వాల్స్ అత్యవసరముగా నిర్మించవలసిన అవసరము వున్నది. నగరపాలక సంస్థ కార్పోరేటర్లుగా మేము చేసిన ఉత్తర భారతదేశ పర్యటనలో సిమ్లా మరియు జమ్మూ-కాశ్మీర్ ప్రాంతములలో నిర్మించిన మాదిరిగా రక్షణ గోడలు (మెష్‌తో ఏర్పాటు చేసినవి) అత్యవసరముగా నిర్మించి, జరగబోవు ప్రమాదములను నివారించుటకు తగు చర్యలు తీసుకోవలసినదిగా ప్రతిపాదించుచున్నాము.

శ్రీ సిరిపురపు ఫిలిప్స్ గ్రిటన్, 18వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన :-

71/258- 18వ డివిజన్‌లోని బాడవపేటలో పేద షెడ్యూల్డు కులాలు మరియు వెనుకబడిన తరగతుల ప్రజలకు 1965వ సం.ము ట్రాన్స్‌ఫర్ బై సేల్ ద్వారా తమలం కృపమ్మ గార్కి యిచ్చిన పట్టా ప్లాట్ నెం.54 యింటిని వారి మనవడు అయినటువంటి తమలం అనిల్‌బాబుకు గిఫ్టు మరియు హక్కు రిజిస్ట్రేషన్ చేయుటకు టౌన్ ప్లానింగ్‌లో విభాగమైన సర్వే విభాగము నుండి టి.యస్.ఆర్. కాపీ ప్రైవేటు స్థలముగా యిప్పించి విజయవాడ తాహశిల్దార్ (అర్బన్) ద్వారా నో-అబ్జెక్షన్ లెటర్ యిప్పించి రిజిస్ట్రేషన్‌కు మన మున్సిపల్ కార్పోరేషన్ సహకరించవలసినదిగా కోరుచున్నాను.

విజయవాడ, బాడవపేట యన్.టి.యస్. నెం.33, బ్లాక్ నెం.2, రెవిన్యూ వార్డు నెం.11, కొండపోరంబోకు 1965వ సం.ము ఆక్రమణదారులకు జి.ఓ. నెం.491, తేది: 1-4-1965 ప్రకారము చ.గ. రూ.1/- చొప్పున రూ.166/-లు చెల్లించి, శ్రీమతి తమలం కృపమ్మ ప్లాటు నెం.54ను ట్రాన్స్‌ఫర్ బై సేల్ విజయవాడ మున్సిపాలిటీ వారి ద్వారా కొనుగోలు చేసి, ది.19-04-1965వ తేదీన విజయవాడ సబ్-రిజిస్ట్రారు వారి కార్యాలయము ద్వారా రిజిష్టరు చేయించుకొనియున్నారు. యిందు నిమిత్తమై విచారించగా, సదరు విషయములో విజయవాడ కార్పోరేషన్ మరియు ఎం.ఆర్.ఓ. వారి అనుమతి కావలయునని సబ్-రిజిస్ట్రారు వారు తెలియజేయుచున్నారు. ~~ఈ~~ విషయములో ~~ఈ~~ క్రింద నుదహరించిన అంశములు పరిశీలించగా,

1. సదరు యన్.టి.యస్. నెం.33, బ్లాకు నెం.2, రెవిన్యూ వార్డులోని ప్లాటు నెం.54ను 1965వ సం.మున ట్రాన్స్‌ఫర్ బై సేల్ ద్వారా విజయవాడ మున్సిపాలిటీ ద్వారా రిజిష్టరు చేయబడినది.
2. సదరు సేల్ డీడ్ నందు రిజిష్టరు కాబడిన 5 సంవత్సరముల లోపు అన్యాక్రాంతము చేయరాదని షరతు విధించబడినది. యిప్పటికి 42 సం.ములు గడచినది.
3. పిల్లల పైచదువుల నిమిత్తమునూ బ్యాంకులలో లోన్స్ తీసుకొనవలెనన్న, ఎల్.ఐ.సి. లోను ద్వారా ఇల్లు కట్టుకొనుటకు, ఎక్కడైనా సదరు భూమిని హామీగా పెట్టవలెనన్న చాలా ఇబ్బందిగా వున్నది.
4. వారసులకు హక్కు బదలాయించుకొనవలెనన్నా, రిజిస్ట్రారు ఆఫీసు వారు మున్సిపాలిటీ వారు మరియు తహశిల్దార్ రెవిన్యూ అధికారుల వారి ''నో-అబ్జెక్షన్'' సర్టిఫికెట్ కావలయునని అభ్యంతరము పెట్టుచున్నారు.
5. రిజిష్టరు చేయించుకొనిన వారు మరణించిన, వారి పిల్లలకు హక్కు బదలాయించుటకు చాలా ఇబ్బందులు ఎదురవుచున్నవి.

కావున పై విషయములన్ని పరిగణనలోనికి తీసికొని, విజయవాడ మున్సిపల్ కార్పోరేషన్, టౌన్ ప్లానింగ్ సర్వే విభాగము వారు తగు పర్మిషన్ ఇప్పించగలందులకు కోరుచున్నారు. అదియును గాక మున్సిపల్ రికార్డు నందు సేల్ డీడ్ రిజిష్టరు అయిన వెంటనే ప్రైవేట్ స్థలముగా వారి పేర్లను నమోదు చేయించగలందులకు కూడా భవిష్యత్తులో ఇలాంటి ఇబ్బందులు వుండకుండా చూడవలయును. విజయవాడ బాడవపేట యన్.టి.యస్. నెం.33, బ్లాకు నెం.2, రెవిన్యూ వార్డు నెం.11, మొత్తం ఎ.6-78 సెంట్లు భూమి కలదు. మొత్తం భూమిని రోడ్లు మరియు ప్లాట్లుగా విభజించి (లే-అవుట్) 1965వ సం.ములో కొందరికి, దరిమిలా సంవత్సరములో కొందరికి మరియు తర్వాత సంవత్సరములలో ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు డబ్బు కట్టించుకొని, ట్రాన్స్‌ఫర్ బై సేల్'' మరియు ''కన్వేయన్స్ డీడ్''ల ద్వారా విజయవాడ సబ్-రిజిస్ట్రారు ఆఫీసులో మున్సిపల్ అధికారులు రిజిష్టరు చేసియున్నారు. కావున, తరువాత కాలములో వారసులకు హక్కు విడుదల వగైరా సందర్భములలో యిబ్బందులు ఎదురు కాకుండా మున్సిపల్ ''టౌన్ సర్వే రిజిష్టర్'' నందు సేల్ మరియు కన్వేయన్స్ డీడ్‌ల ద్వారా

రిజిష్టరు చేయించుకొన్న వారి పేర్లు ప్రైవేటు స్థలముగా నమోదు చేయుటకు కోరుచున్నాను. కౌన్సిల్ తీర్మానము ద్వారా విజయవాడ బాడవపేట నివాసులు మరియు విజయవాడ పరిధిలోని **59** డివిజన్లలో మన మున్సిపల్ కార్పోరేషన్ ద్వారా రిజిస్ట్రేషన్ చేయబడినపేద ప్రజల అన్ని ఇళ్ళకు, ప్రైవేట్ స్థలముగా టౌన్ ప్లానింగ్ సర్వే విభాగము నుండి విజయవాడ తహశిల్దార్ గారి ఆఫీసు నుండి రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు నో- అబ్జెక్షన్ లెటర్ కొరకు శాశ్వత పరిష్కారము కోరుచూ కౌన్సిల్ సమావేశము ముందు ఉంచుచూ ప్రతిపాదించుచున్నాను.

శ్రీ గోగుల రమణా రావు, **54**వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన :-

**72/259-** నగరంలో దోమల నిర్మూలనకు గతంలో స్పెషల్ డ్రైవ్ చేపట్టడము జరిగినది. ప్రస్తుతము ఆపి వేసినారు. దోమలు విపరీతముగా పెరిగి నగర ప్రజలు నిద్రలేక అనారోగ్యానికి గురవుచున్నారు. కనుక దోమల నిర్మూలనకు ప్రత్యేక శ్రద్ధ తీసుకొనగలరు.

శ్రీ సిరిపురపు ఫిలిప్స్ గ్రిటన్, **18**వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన :-

**73/260-** విజయవాడ మున్సిపల్ కార్పోరేషన్ యు.సి.డి. విభాగములో గత కొన్ని సంవత్సరములుగా యానిమేటర్‌గా పనిచేయుచున్న నిరుద్యోగులైనటువంటి ఈ యానిమేటర్స్‌కి నెలవారీ జీతాలు ఏర్పాటు చేయవలసినదిగా కోరుచున్నాము.

విజయవాడ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో నిరుద్యోగులైనటువంటి ఈ యానిమేటర్స్ ట్రైనింగ్ పొంది, విజయవాడ **59** డివిజన్‌లలో సోషల్ వర్కర్లకు అసిస్టెంట్లుగా పనిచేస్తూ, డివిజన్‌లలో చదువులేని పేద వారికి డ్వాక్రా గ్రూపులు చేయుచూ, వితంతువులు, వికలాంగులు, వృద్ధులకు, పెన్షన్ అప్లికేషన్స్ పూర్తిచేసి మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో గల అనేకమైన సర్వేలలో సోషల్ వర్కర్స్‌తోపాటు విధులు నిర్వహించుచూ ఈనాటికీ జీత భత్యములు లేకుండా వీరి సేవలను యు.సి.డి. విభాగం వారు సేవలను వినియోగించు కొంటున్నారు. ఇది చాలా విచారించదగిన విషయము.

మన కార్పోరేషన్ పరిధిలో హెల్త్ విభాగం అయినటువంటి శానిటేషన్ పార్కులలో సి.యం.ఇ.వై., మరియు డ్వాక్రా గ్రూపులను పనికి తీసుకొని వారికి శాలరీ ఇస్తున్న రీతిగానే ఈ యు.సి.డి. విభాగంలో యానిమేటర్స్‌ను గ్రూపులుగా చేసి (డ్వాక్రా), (సి.యం.ఇ.వై) యు.సి.డి. విభాగంలో పనిచేయుచున్న ఈ యానిమేటర్స్ అందరినీ గ్రూపులుగా చేసి వారందరికీ యు.సి.డి. విభాగంలోనే వీరు చేయు పనిని కంటిన్యూ చేసి వీరికి జీత భత్యములు ఏర్పాటు చేయవలసినదిగా కోరుచూ ప్రతిపాదించుచున్నాను.

శ్రీమతి మురిపాల సత్యవతి, **58**వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన :-

**74/261-** విజయవాడ నగరపాలక సంస్థ **58**వ డివిజన్‌లోని శ్రీ రాజీవ్ గాంధీ నగరపాలక సంస్థ ప్రాథమికోన్నత పాఠశాల బిల్డింగ్‌నకు విద్యుత్ సౌకర్యం కల్పించుటకు తగు చర్యలు చేపట్టవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

శ్రీమతి కాజా సరోజ, **19**వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు :-

**75/262-** **19**వ డివిజన్ మున్సిపల్ ఎంప్లాయీస్ కాలనీ నందు భూగర్భ డ్రైనేజీ, మంచినీటి సప్లయి మెయిన్ పైపు లైన్లు పూర్తి చేయడం జరిగినది. కాని గోతులు పూడ్చకపోవడం వలన స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొను చున్నారు. కావున, ఎంప్లాయీస్ కాలనీలో సైడు డ్రైన్లు నిర్మాణంచేసి సిమెంటు రోడ్లు పూర్తి చేయుటకు తగు చర్యలు యుద్ధ ప్రాతిపదికన చేపట్టవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

**76/263-** **19**వ డివిజన్ బెల్లపు శోభనాద్రి వీధి రోడ్డులో ఉన్న కల్వర్టులు పల్లంగా ఉండి డ్రైన్ వాటర్ సక్రమంగా పారుదల జరగక తీవ్ర ఇబ్బందులు ఏర్పడుచున్నవి. కావున వెంటనే కల్వర్టులు రైజింగ్ చేసి అక్కడ రోడ్డు మరమ్మత్తు చర్యలు చేపట్టవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

**77/264-** **19**వ డివిజన్ వేముల శ్యామలాదేవి రోడ్డు నందు వర్తక, వాణిజ్య వర్గాల వారికి ప్రయాణీకుల ఉపయోగం కొరకు దగ్గరలో సులభ మరుగుదొడ్లు లేకపోవడం వలన తీవ్ర ఇబ్బందులు పడుచున్నారు. వేముల శ్యామలాదేవి రోడ్డు వెడల్పు చేయు సందర్భముగా సిగ్నల్స్‌కి దగ్గర క్రాస్ వద్ద చిన్న ఖాళీ స్థలం కామన్ సైటుగా వదిలిన నగరపాలక సంస్థ స్థలం వున్నది. ఆ స్థలం నందు సులభ మరుగుదొడ్లు నిర్మించాలని కోరుతూ గతంలో అనేక అర్జీలు కమీషనర్

గారికి వ్యాపార, వర్తక సంఘాల వారు సమర్పించినారు. కావున వెంటనే సులభ మరుగుదొడ్లు ఆ స్థలం నందు నిర్మించుటకు తగు చర్యలు చేపట్టవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

**78/265-** **19**వ డివిజన్ బ్రహ్మానంద రెడ్డి నగర్ కొండ ప్రాంతంలో పాడైన రిటైనింగ్ వాల్స్ రిపేర్లు చేయక ప్రజలు వర్షానికి తీవ్ర భయాందోళనలు చెందుతున్నారు. ప్రజల ఆస్తి, ప్రాణ నష్టం జరుగకుండా రిటైనింగ్ వాల్స్ మరమ్మత్తు పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

**79/266-** **19**వ డివిజన్ కర్నాటి రామమోహన రావు నగరపాలక సంస్థ హైస్కూలు స్థలం పల్లంగా వుండి వర్షం నీరు నిల్వవుండి స్కూలు విద్యార్థినీ, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనుచున్నారు. కావున స్కూలు ఆవరణలోని స్థలం మొత్తం మెరకచేసి దానిపై సిప్స్ మెటల్ డస్ట్ ఏర్పాటుచేసి చదును చేయవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

**80/267-** **19**వ డివిజన్ నందు భూగర్భ డ్రైనేజి, మంచినీటి సప్లయి మెయిన్ పైపు లైన్లు ఏర్పాటు చేయుట జరిగినది. ఆ సందర్భముగా తీసిన గోతులలో వర్షం నీరు చేరి స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనుచున్నారు. కావున, **19**వ డివిజన్ వివిధ రోడ్లపై ఏర్పడిన గోతులను వెంటనే పూడ్చి, సిప్స్ మెటల్ డస్ట్ ద్వారా మెరక చేయుటకు తగు చర్యలు యుద్ధ ప్రాతిపదికన చేపట్టవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

<u>శ్రీమతి చెన్నూరి సుభాషిణి, **36**వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన</u> :-

**81/268-** విజయవాడ నగరపాలక సంస్థ **36**వ డివిజన్ నందు కొండ ప్రాంతము నందు ఎస్.సి., ఎస్.టి., బి.సి., రెల్లీస్ కులాలకు చెందిన నిరుపేద ప్రజలు నివసిస్తున్నారు. మురికివాడల ప్రాంతంగా ఉన్నది. కొండ ప్రాంతంలోని రిటైనింగ్ వాల్స్ ఇటీవల కురుస్తున్న వర్షాలకు బీటలువారి ప్రమాద స్థితికి నిలయంగా మారినవి. స్థానిక ప్రజలు తీవ్ర భయాందోళనలు చెందుతున్నారు. కావున, వెంటనే రిటైనింగ్ వాల్స్ మరమ్మత్తు పనులు యుద్ధప్రాతిపదికన పూర్తి చేయుటకు తగు చర్యలు చేపట్టవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

<u>శ్రీమతి పెన్మెత్స దుర్గా భవాని, **53**వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు</u> :-

**82/269-** నగరపాలక సంస్థలో పనిచేసే మహిళా ఉద్యోగులపై జరిగే వేధింపుల నరికట్టి బాధితులకు న్యాయం చేసేందుకై ఏర్పాటు చేయబడిన 'ఉమెన్ ప్రొటెక్షన్ సెల్' ను బలోపేతం చేయవలసిందిగాను, సుప్రీం కోర్టు గైడ్ లైన్స్ ప్రకారం నిబంధనలకనుగుణంగా మహిళా సమస్యలపట్ల పూర్తి అవగాహన కల్గి నిష్ణాతులైన వారిని ఈ కమిటీలో సభ్యులుగా నియమించి బాధిత మహిళలకు న్యాయం చేయగలందులకు ఈ సెల్‌ను పటిష్టపరిచేందుకు చర్యలు తీసుకోవలసినదిగా ప్రతిపాదన.

**83/270-** ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ (ADB) నుండి నగరపాలక సంస్థకు నిధులు వస్తున్నట్లు తెలిసియున్నది. సదరు సంస్థ యొక్క విధి విధానాలు చర్చించి, పూర్వ పరాలను పరిశీలించిన తరువాతనే ఈ నిధుల సేకరణకు పూనుకోవాలని కోరుతూ ప్రతిపాదన.

<u>శ్రీ పి.గౌతమ్ రెడ్డి, **44**వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు</u> :-

**84/271-** ఈ మధ్య కాలములో మన నగరములో కురిసిన వర్షాల వలన తదనంతరం వచ్చిన వరద వలన ప్రజల ఆరోగ్యం దెబ్బతినే పరిస్థితి వున్నది. కావున, డయేరియా వంటి జబ్బులు రాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ప్రతిపాదించడమైనది.

**85/272-** విజయవాడ నగరంలోని లోతట్టు ప్రాంతాలు బుడమేరు వరద నీటిలో మునిగిపోయి ప్రజల జీవనం అతలాకుతలం అయి, ప్రజా జీవనం స్థంభించిపోయినది. ప్రజలు నిద్రాహారాలు లేక నానా అగచాట్లు పడినారు. ప్రతిసారీ ఈ రకమైన వరద వల్ల ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరుగుచున్నది. కావున, బుడమేరు వరద రాకుండా శాశ్వత చర్యలు తీసుకోవాలని కోరుచూ ప్రతిపాదించడమైనది.

శ్రీ ఖాదర్, 27వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన :-

**86/273–** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ''ఆరోగ్యశ్రీ'' పథకానికి సంబంధించి నగర ప్రజలకు దాని పూర్తి వివరాలు అందించే వీలుగా తాత్కాలికముగా నగరపాలక సంస్థ ఆవరణలో ''హెల్ప్ డెస్క్'' ను ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

శ్రీ కాశీనాధ్ దోనేపూడి, 23వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు :-

**87/274–** నగరపాలక సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగ, ఉపాధ్యాయ, సిబ్బంది తదితరులకు గృహావసరాల నిమిత్తం తీసుకొన్న స్థలం రిజిస్ట్రేషన్‌కు చర్యలు చేపడుతూనే ఎలాట్‌మెంట్ కాకుండా మిగిలివున్న వాటిని గుర్తించి కేటాయించేందుకు తగు చర్యలు చేపట్టాల్సిందిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

**88/275–** ఇటీవల సంభవించిన వరదల సందర్భముగా దెబ్బతిన్న డ్రైన్లు, రోడ్ల పునర్నిర్మాణానికి తగు చర్యలు చేపట్టాల్సిందిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

**89/276–** వర్షాలు, వరదలు రాకముందే నగరంలో ప్రధాన రోడ్లు, అంతర్గత రోడ్లు దెబ్బతిని పాడైపోయి వాహన చోదకులకు, పాదచారులకు తీవ్రమైన ఇబ్బందులకు గురిచేస్తున్న స్థితిలో ఆ రోడ్ల పునర్‌నిర్మాణానికి తగు చర్యలు చేపట్టాల్సినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

శ్రీమతి కొప్పురపు శ్రీదేవి, 59వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు :-

**90/277–** విజయవాడ నగరంలో వరదల ముంపుకు ప్రధాన కారణమైన బుడమేరుకి కరకట్టలను రిపేర్లు చేయుటకు, అభివృద్ధిపరచుటకు తగు చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

**91/278–** విజయవాడ నగరంలో వర్షాలకు, వరదలకు దెబ్బతిన్న రోడ్లు, సైడు డ్రైన్లు తక్షణమే రిపేర్లు చేయుటకు యుద్ధ ప్రాతిపదికన తగు చర్యలు చేపట్టవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

**92/279–** విజయవాడ నగరములో బుడమేరు ముంపు వలన నగరంలోని రోడ్లు, డ్రైన్లు, పాడైపోవడంతోపాటు ప్రజల ఆస్తులకు నష్టం జరుగుచున్నది. కావున, బుడమేరు వరద ముంపు నివారణకు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే తగు చర్యలు చేపట్టాలని, అవసరమైన ప్రత్యేక గ్రాంట్లు విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ ప్రతిపాదించడమైనది.

సెక్రటరీ ఇన్‌ఛార్జి,<br>
విజయవాడ నగరపాలక సంస్థ.

అందరు వార్డు మెంబర్లకు మరియు ఎక్స్-అఫిషియో మెంబర్లకు.

నకలు:-స్థాయీ సంఘ ఛైర్‌పర్సన్ మరియు మేయరు గారికి,
- ,, డిప్యూటీ మేయరు గారికి,
- ,, కో-ఆప్టెడ్ మెంబర్లకు,
- ,, కమీషనరు గారికి మరియు అదనపు కమీషనరు (జనరల్) గారికి,
- ,, ఎగ్జామినర్ గారికి మరియు అందరు అధికారులకు,
- ,, అందరు సూపరింటెండెంటులకు,
- ,, నోటీసు బోర్డునకు.

దీ.22-08-2008 శుక్రవారము ఉదయము గం.10.30 ని॥లకు జరుగు
సాధారణ సర్వ సభ్య సమావేశమునకు కమీషనరు గారిచే ప్రవేశపెట్టబడిన అదనపు అంశములు

...

93/280-స్పెషల్ గ్రేడ్ సెక్రటరీ, అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ, విజయవాడ పట్టణము వారు తమ లేఖ నందు, నున్న మ్యాంగో మార్కెట్టుకు అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ వారు వేసిన పైపు లైను ద్వారా నీటి సరఫరా చేయవలసినది గాను, అందుకు అవసరమగు నీటి సరఫరా పైపు లైనును మ్యాంగో మార్కెట్టు నుండి వేసికొనుటకు చర్యలు తీసుకోగలమని వారి లేఖ నందు కోరియున్నారు.

ప్రస్తుత నీటి పరిస్థితిని మరియు అవకాశములను పరిశీలించిన పిమ్మట ఈ క్రింది షరతులకు లోబడి అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ, నున్న మ్యాంగో మార్కెట్టు, నున్న వారికి నీటి వసతి కల్పించవచ్చును.

1) అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ వారు 300 యం.యం. డయా డి.ఐ. పైపు లైను అవుట్ లెట్ పాయింట్, యన్.యస్.సి. బోస్ నగర్ ఈ.యల్.ఎస్.ఆర్.నుండి అగ్రికల్చర్ మార్కెట్ వారి 200 యం.యం. డయా పి.యస్.సి. పైపు లైనును యింటర్ కనెక్షను నిమిత్తం ఎస్టిమేటు అంచనా అయిన 10 లక్షల రూపాయలు చెల్లించవలయును.

2) వాటరు సప్లయి కనెక్షను శాంక్షను అయిన పిదప అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ వారు డిపాజిట్ అమౌంట్ రూ.3,00,000/-లు చెల్లించవలయును.

3) అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ వేసిన 200 ఎం.ఎం. డయా పైపులు కమీషనింగ్ చేయుటకు ముందు పైపు లైన్లు టెస్ట్ చేయవలసియున్నది మరియు యింటర్ కనెక్షన్ చేసిన పాయింటు నుండి మార్కెట్టు యార్డు వరకు గల పైపు లైన్ల మెయిన్‌టనెన్స్ అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ వారు నిర్వహించవలయును.

4) ఒక వాటరు మీటరు కమర్షియల్ కేటగిరిలో యింటర్ కనెక్షను పాయింటు వద్ద నెలకొల్పి, మొదటి 3000 లీటర్లకు రూ.100/-లు మినిమమ్ ఛార్జీగాను అదనంగా వినియోగించిన నీటిపై ప్రతి 1000 లీటర్లకు రూ.21/-లు నీటి పన్ను వసూలు చేయబడును. ఈ మీటరు విజయవాడ మునిసిపల్ కార్పోరేషన్ వారిచే మెయిన్‌లైనుపై ఏర్పాటు చేయబడును.

5) విజయవాడ నగరపాలక సంస్థ నందు లభ్యమైన అదనపు నీటి నుండి మాత్రమే నీరు సరఫరా చేయబడును. మరియు ఎటువంటి నోటీసు లేకుండా నీటి లభ్యంలేని సమయము నందు సరఫరా నిలిపి వేయబడును.

6) నిర్దేశించిన సమయము నందు మాత్రమే ఎన్.ఎస్.సి., బోస్ నగర్ ఈ.ఎల్.ఎస్.ఆర్. నుండి నీరు సప్లయి చేయబడును.

7) త్రాగు నీరు అవసరముల కొరకు మాత్రమే నీటి సరఫరా చేయబడును.

8) డిస్ట్రిబ్యూషన్ పైపు లైను ఎటువంటి మోటారును ఏర్పాటు చేయరాదు. పైపు లైను డెలివరీ పాయింటు వద్ద 'సంపు' ఏర్పాటు చేయవలయును.

9) ఈ పైపు లైనుకు ఎటువంటి రెండవ అవుట్ పుట్ మరియు పైపు లైన్లు విస్తరించుటకు అనుమతించబడదు.

పై నిబంధనలకు లోబడి అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ వారు నీటి సౌకర్యం మ్యాంగో మార్కెట్టు వారికి కల్పించుటకు కౌన్సిల్ వారి అనుమతి కోరుచున్న ఆఫీసు సూచనను చదవడమైనది (ఆర్.సి.ఇ3-796/06).

94/281- చీఫ్ మేనేజరు, పవర్ గ్రిడ్ కార్పోరేషన్ యిండియా లిమిటెడ్, నున్న గ్రామము వారు తమ లేఖ నందు, నున్న గ్రామము నందు గల తమ సిబ్బంది నివాస క్వార్టర్లకు అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ వారు వేసిన పైపు లైను ద్వారా నీటి సరఫరా చేయవలసినదిగాను, అందుకు అవసరమగు నీటి సరఫరా పైపు లైనును మ్యాంగో మార్కెట్టు నుండి వేసికొనుటకు చర్యలు తీసుకోగలమని వారి లేఖ నందు కోరియున్నారు.

ప్రస్తుత నీటి పరిస్థితిని మరియు అవకాశములను పరిశీలించిన పిమ్మట ఈ క్రింది షరతులకు లోబడి పవర్ గ్రిడ్ కార్పోరేషన్ యిండియా లిమిటెడ్, నున్న గ్రామము వారికి నీటి వసతి కల్పించవచ్చును.

1) అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ వారి నుండి పైపు లైను ద్వారా నీటి సరఫరా పొందుటకు అనుమతి పత్రము పొంది సమర్పించవలెను. లేక తాము సొంతముగా యన్.యస్.సి. బోస్ నగర్, ఈ.యల్.ఎస్.ఆర్.నుండి నున్న మ్యాంగో మార్కెట్టు వరకు మరియు నున్న మ్యాంగో మార్కెట్టు నుండి తమ క్వార్టర్సు వరకు పైపు లైను మరియు యింటర్నల్ డిస్ట్రిబ్యూషన్ నెట్వర్కు ఏర్పరచుకొనవలెను.

2) యన్.యస్.సి. బోస్ నగర్ ఈ.యస్.ఎస్.ఆర్. నుండి అగ్రికల్చర్ మార్కెట్టు వారి యింటర్ కనెక్షను పాయింటు వరకు 300 ఎం.ఎం. డయా పైపు లైను నిమిత్తం అంచనా వ్యయములో 50% అయిన రూ.5.00 లక్షల రూపాయలను పవర్ గ్రిడ్ కార్పోరేషన్ యిండియా లిమిటెడ్ వారు చెల్లించవలయును.

3) వాటరు సప్లయి కనెక్షను శాంక్షను అయిన పిదప తిరిగి చెల్లించని విధముగా రూ.3.00 లక్షలు డిపాజిట్ అమౌంట్గా పవర్ గ్రిడ్ కార్పోరేషన్ యిండియా లిమిటెడ్ వారు చెల్లించవలయును.

4) ఒక వాటరు మీటరు కమర్షియల్ కేటగిరిలో యింటర్ కనెక్షను పాయింటు వద్ద నెలకొల్పి, మొదటి 3000 లీటర్లకు రూ.100/-లు మినిమమ్ ఛార్జీగాను అదనంగా వినియోగించిన నీటిపై ప్రతి 1000 లీటర్లకు రూ.21/-లు నీటి పన్ను వసూలు చేయబడును. ఈ మీటరు విజయవాడ మునిసిపల్ కార్పోరేషన్ వారిచే మెయిన్లైనుపై ఏర్పాటు చేయబడును.

5) విజయవాడ నగరపాలక సంస్థ నందు లభ్యమైన అదనపు నీటి నుండి మాత్రమే నీరు సరఫరా చేయబడును. మరియు ఎటువంటి నోటీసు లేకుండా నీటి లభ్యంలేని సమయము నందు సరఫరా నిలిపి వేయబడును.

6) నిర్దేశించిన సమయము నందు మాత్రమే ఎన్.ఎస్.సి., బోస్ నగర్ ఈ.ఎల్.ఎస్.ఆర్. నుండి నీరు సప్లయి చేయబడును.

7) త్రాగు నీటి అవసరముల కొరకు మాత్రమే నీటి సరఫరా చేయబడును.

8) డిస్ట్రిబ్యూషన్ పైపు లైను ఎటువంటి మోటారును ఏర్పాటు చేయరాదు. పైపు లైను డెలివరీ పాయింటు వద్ద 'సంపు' ఏర్పాటు చేయవలయును.

9) ప్రజా అవసరముల దృష్ట్యా పైపు లైను కెపాసిటీలో మార్పులు జరుపుకొనుటకు విజయవాడ నగరపాలక సంస్థకు హక్కు కలిగియున్నది.

10) ఈ పైపు లైనుకు ఎటువంటి రెండవ అవుట్ పుట్ మరియు పైపు లైన్లు విస్తరించుటకు అనుమతించబడదు.

పై నిబంధనలకు లోబడి పవర్ గ్రిడ్ కార్పోరేషన్ యిండియా లిమిటెడ్, నున్న వారి క్వార్టర్సుకు నీటి సౌకర్యం కల్పించుటకు కౌన్సిల్ వారి అనుమతి కోరుచున్న ఆఫీసు సూచనను చదవడమైనది (ఆర్.సి.ఇ3-796 ఎ / 06).

95/282- రాష్ట్ర ప్రభుత్వం జి.ఓ.యం.యస్. నెం.1089, తేది: 25-07-2008 నందు పట్టణ పేద ప్రజలకు (దారిద్ర్యపు రేఖకు దిగువనున్న) మంచి నీటి సౌకర్యం కల్పించుటకు ప్రస్తుతం ఉన్న ఇంటి కుళాయి డొనేషన్ ఛార్జీలు రూ.1200/-ల నుండి రూ.200/-లకు తగ్గించుచూ ఉత్తర్వులు జారీ చేసియున్నారు. ఈ ఉత్తర్వుల ప్రకారం ఇంటి యజమాని తెల్ల రేషన్ కార్డు కలిగి ఉండవలెను. ఈ డొనేషన్ చార్జీలో పైపు ఖరీదు మరియు రోడ్డు కటింగ్ ఛార్జీలు కలిగియున్నవి.

పైన ఉదహరించిన ప్రభుత్వ ఉత్తర్వులను నగరపాలక సంస్థ నందు అమలుపరచుటకు సదరు విషయమును కౌన్సిల్ వారి ముందుంచడమైనది. (ఆర్.సి.సి.ఇ.నెం.14116/97).

**విజయవాడ నగరపాలక సంస్థకు అనువర్తించబడిన 1955 హైదరాబాద్ మునిసిపల్ కార్పోరేషన్ చట్టములోని సెక్షన్-88(జె) ననుసరించి సప్లిమెంటరీ ఎజెండాలోని అదనపు అంశములు**

...

శ్రీమతి కోనేరు రమాదేవి, 9వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు :-

**96/283**-పటమట పాంతములో రజకులకు దోభిఖానా లేక పోవుట వలన ఈ ప్రాంతములోని రజకులు చాలా ఇబ్బందిపడుచున్నారు. కావున, పటమట ప్రాంతములో ఒక దోబిఖానా కట్టించునట్లు తీర్మానము చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**97/284**-పటమట ప్రాంతములోని మాంసము విక్రయ షాపుల వారు షుమారుగా **80** షాపులు ఉన్నాయి. వీరందరూ తమ మేకలనుగాని, గొర్రెలనుగాని ఇప్పుడున్న కబేలాకు తీసుకొని వెళ్ళాలంటే షుమారుగా **16** కిలోమీటర్లు దూరము ఉన్నది. దీని వలన ఈ జీవాలను అక్కడికి తీసుకొని వెళ్ళటానికి వ్యయ ప్రయాసలు పడుచున్నారు. కావున ఈ విషయముపై చర్చించి పటమట ప్రాంతములో ఒక కబేలాని కట్టించునట్లు తీర్మానము చేయవలెను.

శ్రీ కాశీనాథ్ దోనేపూడి, 23వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు :-

**98/285**-విజయవాడ నగరములో 5వ నెంబరు జాతీయ రహదారిపై విపరీతంగా ట్రాఫిక్ రద్దీ పెరగడం వలన తరచూ ప్రమాదాలు జరిగి ప్రాణ నష్టం జరుగుచున్నది. అందువలన ట్రాఫిక్ ఇబ్బందుల దృష్ట్యా జాతీయ రహదారిపై అవసరమైన చోట్ల ఫుట్ బ్రిడ్జిలు నిర్మించేందుకు తగిన చర్యలు యుద్ధ ప్రాతిపదికన చేపట్టవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

**99/286**-ప్రజా పంపిణీ వ్యవస్థ పరిరక్షించే దాంట్లో భాగంగా శాశ్వత ప్రాతిపదికపై డి.పి.ఎల్. కేంద్రంను విజయవాడ నగరంలో ఏర్పాటుకు తక్షణం తగు చర్యలు చేపట్టాల్సిందిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

**100/287**-ఎ.పి. రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులు నెం.**313**-ఎ, తేది: **31-05-2007** ప్రకారం విజయవాడ నగరపాలక సంస్థ నందు ఫుల్ టైం మరియు పార్టు టైమ్ కంటింజెంట్ వర్కర్ల వేతనాలు సవరించి అమలు జరుపుటకు తగిన చర్యలు చేపట్టవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

శ్రీ మహాదేవు అప్పాజీరావు, 38వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-

101/288-నగరములో వన్‌టౌన్ ప్రాంతములో రాజకీయ, అధ్యాత్మిక, కళారంగానికి చెందిన కార్యక్రమములు నిర్వహించుటకు అనువుగా ఉన్న ఏకైక గాంధీజీ మున్సిపల్ హై స్కూల్ గ్రౌండు నందు స్కూలు, కాలేజీ సెలవు దినములలో కార్యక్రమములు నిర్వహించుటకు అనుమతి ఇవ్వవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీమతి తాడి శకుంతల, మాజీ మేయరు మరియు 7వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-

102/289- 7వ డివిజనులోని ప్రజాశక్తి నగర్, రత్నమాంబ వీధిలోని డోరు నెంబరు 32-2/1-1/2 BD, NTS No.444 (P) మరియు 493 బ్లాక్ నెం.7 నందు గల కార్పోరేషన్‌కు చెందిన 101 చదరపు గజాల విస్తీర్ణముగల ఖాళీ స్థలములో నిర్మించిన భవనములో తాత్కాలికంగా "మున్సిపల్ కార్పోరేషన్ ఇంగ్లీషు మీడియం ఎలిమెంటరీ పాఠశాలను" ఏర్పాటు చేయవలసినదిగా ప్రాతిపాదించటమైనది.

శ్రీ ఎరుబోతు రమణారావు, 52వ వార్డు, శ్రీ భీమిరెడ్డి శివ వెంకట జానా రెడ్డి, 56వ వార్డు, శ్రీ గోగుల రమణారావు, 54వ వార్డు మరియు శ్రీ షేక్ కరిముల్లా, 33వ వార్డు మెంబరు గార్ల ప్రతిపాదన:-

103/290-52వ డివిజన్ న్యూ రాజరాజేశ్వరి పేట మరియు 49, 53, 54, 55, 56, 57, 58, 59వ డివిజన్ ప్రాంతాలు అన్నియూ బుడమేరు వచ్చు సమయమున పూర్తిగా నీటమునిగి, ఆ ప్రాంత ప్రజలు తీవ్రమైన ఇబ్బందులుకు గురి అవుచున్నారు. నగరములో బుడమేరు కట్ట తెగిపోయిన కరకట్టను తక్షణం పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాము.

సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.

విజయవాడ నగరపాలక సంస్థకు అనువర్తించబడిన 1955 హైదరాబాద్ మున్సిపల్ కార్పోరేషన్ చట్టములోని సెక్షన్-88 (కె) ననుసరించి కమీషనర్ గారిచే ప్రవేశపెట్టబడిన అదనపు అంశము

...

104/291- నగరపాలక సంస్థ యందు ప్రస్తుతము నగరములోని భూగర్భ డ్రైనేజి లైన్ క్లీనింగ్‌నకు మూడు సీవరు లైన్ క్లీనింగ్ మిషనులు కలవు. కావున నగరములోని భూగర్భ డ్రైనేజి వాడకందారులకు మెరుగైన సేవలు అందించుటకు గాను ప్రస్తుతము వున్న మూడు సీవరు లైన్ క్లీనింగ్ మిషనులకు అదనముగా రెండు క్రొత్త సీవరు లైన్ క్లీనింగ్ మిషనులు కొనుగోలు చేయుటకు, సీవర్ లైన్ మిషను చాసిస్ తో కలిపి రూ.1926800/- లు ఒక్కింటికి గాను వెరసి, రెండు వాహనాలకు కలిపి అంచనా మొత్తము రూ.38,53,600/-( 19,26,800 x 2) లు గా అంచనాను తయారు చేసి సదరు అంచనా మొత్తమును 2005-06 ఆర్థిక సంవత్సరమునకు సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ కొరకు నగరపాలక సంస్థకు గ్రాంటుగా యివ్వబడిన మొత్తము రూ.208.07 లక్షల నుండి కొనుగోలు చేయుటకు స్థాయి సంఘము ముందు వుంచబడినది. సదరు స్థాయి సంఘము తీర్మానం నెం.32, తేది.11-05-06 న ఆమోదిస్తూ తీర్మానము చేయుబడినది. సదరు తీర్మానము ప్రకారముగా పలుసార్లు టెండర్లు పిలచిన ఎవ్వరూ పాల్గొనలేదు. మరియు అద్దె ప్రాతిపదికన పెట్టుటకు కూడా టెండర్లు పిలిచిన ఎవ్వరూ పాల్గొన లేదు ఇందుపై HMWS &SB లో ఉపయోగించే Airteck వాహనములు పరిశీలించ బడినవి. యిప్పుడు విజయవాడ నగరపాలక సంస్థ కు J.N.N.U.R.M నిధుల ద్వారా డ్రైనేజి పనులు ఎక్కువగా జరుగుట వలన ముందస్తు పనులు దృష్టి లో పెట్టుకొని యింకనూ మూడు సీవర్ లైన్ క్లీనింగ్ మిషనులు (9000 Capacity) ను కొనుగోలు చేయుటకు(హైదరాబాదు మెట్రో సీవరేజ్ బోర్డు, హైదరాబాదు వారు టెండర్లు పిలిచే విధముగా ) ఒక్కింటికి గాను రూ.28,06,600/- వెరసి మూడు వాహనములకు 84.20 లక్షలుగా అంచనాలను తయారు చేయడమైనది. సదరు అంచనా మొత్తమును 2008-09 వార్షిక బడ్జెట్ నుండి వాహనముల కొనుగోలు నిమిత్తము 2.10 కోట్లు నుండి కొనుగోలు చేయుటకు ప్రభుత్వ అనుమతి కోరుటకు కౌన్సిల్ వారి ఆమోదము కొరకు వుంచడమైనది.

(Rc.V1-27407/06)

సెక్రటరి, 22/8/2008
విజయవాడ నగరపాలక సంస్థ.

## ది.22-08-2008 శుక్రవారము ఉదయము గం.10.30 ని॥లకు జరుగు విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ సర్వ సభ్య సమావేశపు తీర్మానములు

సభ్యుల హాజరు

1. శ్రీమతి మల్లిక బేగం,
   మేయరు మరియు సభాధ్యక్షులు
2. శ్రీ సామంతపూడి నరసరాజు,
   డిప్యూటీ మేయరు.
3. శ్రీ ముసునూరి సుబ్బారావు
4. శ్రీ కలపాల అంబేద్కర్
5. శ్రీ చెరుకూరి కృష్ణ కుమార్
6. శ్రీ ఇజ్జాడ అప్పలనాయుడు
7. శ్రీమతి తాడి శకుంతల
8. శ్రీమతి నల్లూరు ఉషారాణి
9. శ్రీమతి కోనేరు రమాదేవి
10. శ్రీ రామాయణపు శ్రీనివాస రావు
11. శ్రీ నడకుదిటి సుబ్బరాజు
12. శ్రీమతి కోగంటి విమలకుమారి
13. శ్రీ ఉమ్మడిశెట్టి బహదూర్
14. శ్రీ బొడ్డు అప్పలనాయుడు
15. శ్రీమతి కాజా సరోజ
16. శ్రీమతి ఆఫ్రీన్ సుల్తానా
17. శ్రీమతి ముత్తంశెట్టి వెంకట రత్న బిందు
18. శ్రీ అడపా శేషగిరి
19. శ్రీ కాశీనాథ్ దోనేపూడి
20. శ్రీ కోరాడ రామ్మోహన రావు
21. శ్రీ బుద్దా జగన్నాథం
22. శ్రీ యలకల చలపతి రావు
23. శ్రీ ఖాదర్
24. శ్రీ పత్తి నాగేశ్వర రావు
25. శ్రీ గుమ్మడిదల కోటేశ్వర రావు
26. శ్రీ తాజ్‌నోత్ దాసు
27. శ్రీ ధూళిపూడి వెంకట రమణ బాబు
28. శ్రీ షేక్ కరీముల్లా
29. శ్రీమతి సుఖమంచి శైలజ
30. శ్రీమతి చిలకా సలోమి
31. శ్రీమతి చెన్నూరి సుభాషిణి
32. శ్రీ బోయి సత్యబాబు
33. శ్రీ మహదేవు అప్పాజీరావు
34. శ్రీ నూకల నాగేశ్వర రావు
35. శ్రీ కునుకు రాజశేఖర్
36. శ్రీమతి వీరమాచినేని లలిత
37. శ్రీ పూనూరు గౌతమ్ రెడ్డి
38. శ్రీమతి పిల్లి లక్ష్మి తులసి
39. శ్రీ మీసాల రాజేశ్వర రావు
40. శ్రీ దోనేపూడి శంకర్
41. శ్రీ ఆకుల వెంకట కిరణ్ కుమార్
42. శ్రీ శిష్ట్లా రామలింగ మూర్తి
43. శ్రీ ఎరుబోతు రమణారావు
44. శ్రీమతి పెన్మెత్స దుర్గా భవాని
45. శ్రీ గోగుల రమణారావు
46. శ్రీ చిగురుపాటి బాబూరావు
47. శ్రీ బి.హెచ్.యస్.వి.జానారెడ్డి
48. శ్రీమతి వీర్ల వరలక్ష్మి
49. శ్రీమతి మురిపాల సత్యవతి
50. శ్రీమతి కొప్పురపు శ్రీదేవి

ఎక్స్-అఫిషియో సభ్యులు:-

1. శ్రీ షేక్ నాసర్ వలి, ఎం.ఎల్.ఏ.,
   పశ్చిమ నియోజక వర్గ శాసన సభ్యులు.
2. శ్రీ ఐలాపురం వెంకయ్య, ఎం.ఎల్.సి.,
3. శ్రీ జల్లి విల్సన్, ఎం.ఎల్.సి.,

కో-ఆప్టెడ్ సభ్యులు:-

1. శ్రీ కోరాడ విజయకుమార్
2. శ్రీమతి చలపాటి లలితాదేవి
3. శ్రీమతి కడియం చారమ్మ
4. శ్రీ మునీర్ అహ్మద్

సభకు గౌ॥ మేయరు శ్రీమతి మల్లిక బేగం గారు అధ్యక్షత వహించినారు.

సంతాప తీర్మానములు :

1) శ్రీ చనుమోలు వెంకట్రావు, మాజీ మంత్రివర్యులు మరియు మైలవరం శాసన సభ్యులు గారు ది.07-07-2008న స్వర్గస్తులైనారు. వారి మృతిపట్ల ఈ కౌన్సిల్ వారు తీవ్ర దిగ్భ్రాంతి చెందుతూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ తీర్మానించడమైనది.

2) శ్రీ బి.యస్.జయరాజు, ఎక్స్-ఎం.ఎల్.ఏ., గారు ది.01-08-2008న స్వర్గస్తులైనారు. వారి మృతిపట్ల ఈ కౌన్సిల్ వారు తీవ్ర దిగ్భ్రాంతి చెందుతూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ తీర్మానించడమైనది.

3) శ్రీ హరికిషన్ సింగ్ సూర్జిత్ గారు స్వాతంత్ర్య సమరయోధుడు ది.01-08-2008న స్వర్గస్తులైనారు. వారి మృతిపట్ల ఈ కౌన్సిల్ వారు తీవ్ర దిగ్భ్రాంతి చెందుతూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ తీర్మానించడమైనది.

**1/188** – ధృవపర్చటమైనది.
కొన్ని ప్రతిపాదనలు కౌన్సిల్‌లో చర్చకు అనుమతించనందుకు నిరసనగా సి.పి.ఐ.(ఎం.), సి.పి.ఐ., టి.డి.పి., సభ్యులు సభ నుండి వాకౌట్ చేసినారు.

**2/189** – ప్రశ్నలు – జవాబులు

**3/190** – శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామివార్ల దేవస్థానము అభివృద్ధిపరచుటలో భాగముగా ఘాట్ రోడ్డు వెడల్పు చేయు నిమిత్తం ఆటంకముగా వున్న ''రిజర్వాయర్''ను తొలగించుటకు నిర్ణయిస్తూ, సదరు ప్రాంతములకు నీటి సరఫరాకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయవలసి నదిగాను, రిజర్వాయర్ తొలగించిన ప్రాంతములో జాతిపిత మహాత్మా గాంధీ ''బస్ట్ సైజ్'' విగ్రహాన్ని ఏర్పాటుచేసి, రిజర్వాయర్ ప్రారంభించినటువంటి ''శిలా ఫలకాన్ని'' సదరు విగ్రహం వద్ద ప్రజల సందర్శనార్థం ఏర్పాటు చేయుటకు నిర్ణయిస్తూ, నూతన రిజర్వాయర్ నిర్మాణమునకు అగు వ్యయం ఎండోమెంట్స్ అధికారులతో చర్చించి, సదరు విషయమును స్థాయీ సంఘము ముందుంచవలసినదిగా తీర్మానించడమైనది.

**4/191** – ఆఫీసు సూచన ఆమోదిస్తూ, జక్కంపూడి, అంబాపురం, ఫిర్యాదినైనవరం, పాతపాడు, దోనెటికూరు, నిడమానూరు, పోరంకి, తాడిగడప గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పనకు డి.పి.ఆర్.లను తయారు చేయవలసినదిగా ఉడా వారిని కోరుతూ తీర్మానించడ మైనది.

**5/192** – J.N.N.U.R.M. పథకం ద్వారా నగరంలో నిర్మిస్తున్న గృహ నిర్మాణమునకు మొదటి దశలో **15,000** గృహములు మరియు మౌలిక సదుపాయముల కల్పనకు మంజూరు కాబడిన మొత్తము రూ.**258.74** కోట్లు, రెండవ దశలో **6,752** గృహములు మరియు మౌలిక సదుపాయముల కల్పనకు మంజూరు కాబడిన మొత్తము రూ.**190.88** కోట్లు. అయితే ప్రస్తుతము పెరిగిన నిర్మాణ వ్యయము ప్రకారము ఈ క్రింద పేర్కొన్న విధముగా అధిక మొత్తము కావలసియున్నది.

| | | |
|---|---|---|
| మొదటి దశ గృహ నిర్మాణమునకు | .. | రూ.**102.19** కోట్లు |
| మౌలిక సదుపాయాల కల్పనకు | .. | **15.19** కోట్లు |
| రెండవ దశ గృహ నిర్మాణమునకు | .. | **57.39** కోట్లు |
| మౌలిక సదుపాయాల కల్పనకు | .. | **11.56** కోట్లు |

**2008-2009** ఎస్.ఎస్.ఆర్. రేట్లు ప్రకారము పెరిగిన పై మొత్తములను భరించుటకునూ, గ్రాంటుగా మంజూరు చేయవలసినదిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించడమైనది.

**6/193** – ఆఫీసు సూచన ఆమోదిస్తూ, 7వ డివిజన్‌లో ఏర్పాటు చేయు పాఠశాలకు శ్రీ తాడేపల్లి రాఘవ నారాయణ శాస్త్రి నగరపాలక సంస్థ ప్రాథమికోన్నత పాఠశాలగా కొనసాగించుటకు నిర్ణయిస్తూ తీర్మానించడమైనది.

**7/194** – ఆఫీసు సూచన ఆమోదించడమైనది.

**8/195** – ఆఫీసు సూచన ఆమోదించడమైనది.

**9/196** – రికార్డు చేయడమైనది. వాంబే కాలనీ గృహముల మరమ్మత్తులకు వెంటనే చర్యలు తీసుకొనవలసినదిగా కమీషనర్ గారిని కోరుతూ తీర్మానించడమైనది.

పై అంశముపై సి.పి.ఐ.(ఎం) సభ్యులు రిపేర్ల బాధ్యత లబ్ధిదారులకే అప్పగించాలని తమ అభిప్రాయమును రికార్డు చేయవలసినదిగా కోరినారు.

**10/197** – రికార్డు చేయడమైనది.

సభ్యుల ఆమోదముతో ఈ క్రింది 8 అంశములు ముందుగా చర్చించుట జరిగినది.

**85/272, 90/277,**
**92/279** మరియు **103/290** – ఆమోదిస్తూ తగు చర్యలు తీసుకొనవలసినదిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించడమైనది.

పై అంశముపై సి.పి.ఐ. సభ్యులైన శ్రీ పి.గౌతమ్ రెడ్డి ఈ క్రింది సూచనలు సూచించడమైనది.

బుడమేరు ముంపు:– సుమారు 16 డివిజన్లు వరద ముంపులో వున్నాయి. 1895వ సం.ములో బ్రిటీష్ అధికారి ఎస్.సి., హుస్సేత్ కమిటీ, 1964 మరియు 1967వ సం.ములలో మిత్రా కమిటీ, 1986లో డా॥ కె.శ్రీరామ్ కమిటీ, ప్రస్తుత ఆర్థిక మంత్రి రోశయ్య గార్ల కమిటీల నివేదికల ప్రకారము విజయవాడ నగరము వరద ముంపు నీటిలో మునగ కుండా వుండుటకుగాను దిగువ తెల్పిన నివారణా చర్యలు తీసుకోవాలి :

1) ఎగువ ప్రాంతములలో గల 74 చెరువులకు పూడిక తీయుట.
2) 4 కె.ఎం., వరకూ మేట వేసిన వి.టి.పి.ఎస్., ప్లై యాష్ను చిన్న డ్రెడ్జర్తో తొలగించాలి.
3) కరకట్టలు బలంగా వేయాలి.
4) డైవర్షన్ చానల్ రాయనపాడు నుండి గుణదల రైల్వే స్టేషన్ దగ్గర బుడమేరులో కలపాలి.
5) కౌలూరు దాటిన తర్వాత 2 టి.ఎం.సి. పరిమాణములో రిజర్వాయరు నిర్మించాలి.
6) 2 లక్షల క్యూసెక్కుల నీరు ఉప్పుటేరు ద్వారా సముద్రములో కలపాలి.
7) 39వ మైలు రాయి వద్ద ఉప్పుటేరును తిన్నగా కట్ చేయాలి.

- ఆపరేషన్ బెజవాడ పేరు మీద రూ.209 కోట్ల ప్రతిపాదనలు వెను వెంటనే అమలు చేయాలి.
- రాయనపాడు నుండి గుణదల వరకూ రూ.40 కోట్లు ఖర్చు అమలు చేయాలి.
- యనమలకుదురు నుండి విజయవాడ వరకూ రూ.9.37 కోట్ల అంచనాలు అమలు చేయాలి.
- వెలగలేరు నుండి కొల్లేరుకు రూ.99 కోట్ల ప్రతిపాదనలు అమలు చేయాలి.

వీటిని రాష్ట్ర ప్రభుత్వం స్పందించి, పరిశీలించినట్లయితే బుడమేరు వరద నివారణకు శాశ్వత అడ్డుకట్ట వేయవచ్చును.

**59/246, 88/275,**
**89/276** మరియు **91/278** – ప్రతిపాదన ఆమోదించడమైనది.

మెజారిటీ సభ్యుల ఆమోదముతో సభను ది.23-08-2008 శనివారము ఉదయం గం.10.30ని॥లకు వాయిదా వేసినట్లు సభాధ్యక్షుల వారైన గౌ॥ మేయరు గారు ప్రకటించినారు.

★★★

వాయిదా అనంతరము ది.23-08-2008 ఉదయం గం.10.30ని॥లకు కొనసాగించిన సాధారణ సర్వ సభ్య సమావేశమునకు హాజరైన సభ్యులు

సభ్యుల హాజరు

1. శ్రీమతి మల్లిక బేగం, మేయరు మరియు సభాధ్యక్షులు
2. శ్రీ సామంతపూడి నరసరాజు, డిప్యూటీ మేయరు.
3. శ్రీ కలపాల అంబేద్కర్
4. శ్రీ చెరుకూరి కృష్ణ కుమార్
5. శ్రీ ఇజ్జాడ అప్పలనాయుడు
6. శ్రీమతి తాడి శకుంతల
7. శ్రీమతి నల్లూరు ఉషారాణి
8. శ్రీమతి కోనేరు రమాదేవి
9. శ్రీ రామాయణపు శ్రీనివాస రావు
10. శ్రీ నడకుదిటి సుబ్బరాజు
11. శ్రీమతి కోగంటి విమలకుమారి
12. శ్రీ ఉమ్మడిశెట్టి బహదూర్
13. శ్రీ బొడ్డు అప్పలనాయుడు
14. శ్రీ దాసరి దాస్ ప్రకాష్
15. శ్రీ మాగంటి వెంకట నరసింహారావు
16. శ్రీ సిరిపురపు ఫిలిప్స్ గ్రిటన్
17. శ్రీమతి కాజా సరోజ
18. శ్రీమతి ముత్తంశెట్టి వెంకట రత్న బిందు
19. శ్రీ అడపా శేషగిరి
20. శ్రీ కాశీనాథ్ దోనేపూడి
21. శ్రీ కోరాడ రామ్మోహన రావు
22. శ్రీ బుద్దా జగన్నాథం
23. శ్రీ యలకల చలపతి రావు
24. శ్రీ ఖాదర్
25. శ్రీ పత్తి నాగేశ్వర రావు
26. శ్రీ గుమ్మడిదల కోటేశ్వర రావు
27. శ్రీ తాజ్‌నోత్ దాసు
28. శ్రీ ధూళిపూడి వెంకట రమణ బాబు
29. శ్రీమతి కోళ్ళ సుధారాణి
30. శ్రీ షేక్ కరీముల్లా
31. శ్రీమతి సుఖమంచి శైలజ
32. శ్రీమతి చిలకా సలోమి
33. శ్రీమతి చెన్నూరి సుభాషిణి
34. శ్రీ బోయి సత్యబాబు
35. శ్రీ మహదేవు అప్పాజీరావు
36. శ్రీ కునుకు రాజశేఖర్
37. శ్రీమతి వీరమాచినేని లలిత
38. శ్రీ పూనూరు గౌతమ్ రెడ్డి
39. శ్రీమతి పిల్లి లక్ష్మి తులసి
40. శ్రీ మీసాల రాజేశ్వర రావు
41. శ్రీ దోనేపూడి శంకర్
42. శ్రీ ఆకుల వెంకట కిరణ్ కుమార్
43. శ్రీ శిష్ట్లా రామలింగ మూర్తి
44. శ్రీ ఎరుబోతు రమణారావు
45. శ్రీమతి పెన్మెత్స దుర్గా భవాని
46. శ్రీ గోగుల రమణారావు
47. శ్రీ చిగురుపాటి బాబూరావు
48. శ్రీ బి.హెచ్.యస్.వి.జానారెడ్డి
49. శ్రీమతి వీర్ల వరలక్ష్మి
50. శ్రీమతి మురిపాల సత్యవతి
51. శ్రీమతి కొప్పురపు శ్రీదేవి

ఎక్స్-అఫిషియో సభ్యులు:-

1. శ్రీ లగడపాటి రాజగోపాల్, ఎం.పి. విజయవాడ పార్లమెంట్ సభ్యులు.
2. శ్రీ ఐలాపురం వెంకయ్య, ఎం.ఎల్.సి.,

కో-ఆప్టెడ్ సభ్యులు:-

1. శ్రీమతి కడియం చారమ్మ
2. శ్రీ మునీర్ అహ్మద్

సభకు గౌ॥ మేయరు శ్రీమతి మల్లిక బేగం గారు అధ్యక్షత వహించినారు.

**11/198** - ఆమోదించడమైనది.

12/199 - ఆమోదించడమైనది.

**13/200** - ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

**14/201** – ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

**15/202** – ఆమోదించడమైనది.

**16/203** – ఆమోదించడమైనది.

**17/204** – తిరస్కరించడమైనది.

**18/205** – ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

**19/206** – ఆమోదించడమైనది.

**20/207** – ''రాజీవ్ గృహ కల్ప'' లబ్దిదారులకు గృహములు ఎలాట్ చేయుటకు తగు ఉత్తర్వులు మంజూరు చేయవలసినదిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించడమైనది.

**21/208** – ఆమోదిస్తూ, జిల్లా బి.సి. సంక్షేమ అధికారి గార్కి పంపుటకు తీర్మానించడమైనది.

**22/209** – ఆమోదించడమైనది.

**23/210** – తక్షణ చర్యలు చేపట్టవలసినదిగా తీర్మానించడమైనది.

**24/211** – ఆమోదిస్తూ, నగరమునందలి గృహములను జి.ఐ.ఎస్. మ్యాపు ఆధారముగా శాస్త్రీయ పద్ధతిలో డోర్ నెంబర్లు ఏర్పాటు చేయు ప్రక్రియను వేగవంతముగా చేయవలసినదిగా తీర్మానించడమైనది.

**25/212** – ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

**26/213** – ''రాజీవ్ గృహ కల్ప'' లబ్దిదారులకు గృహములు ఎలాట్ చేయుటకు తగు ఉత్తర్వులు మంజూరు చేయవలసినదిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించడమైనది.

**27/214** – ఆమోదించడమైనది.

**28/215** – కమీషనరు గార్ని తగు చర్యలు తీసుకొనవలసినదిగా తీర్మానించడమైనది.

**29/216** – ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

**30/217** – ఆమోదిస్తూ, తక్షణ చర్యలు చేపట్టవలసినదిగా తీర్మానించడమైనది.

**31/218** మరియు **32/219** – ఆమోదించడమైనది.

**33/220** – ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

**34/221** – ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

**35/222** – కమీషనర్ గారిని తగు అవసరమైన చర్యలు తీసుకొనవలసినదిగా తీర్మానించడమైనది.

**36/223** – ఆమోదించడమైనది.
**37/224** – ఆమోదించడమైనది.

**38/225** – నిబంధనల ప్రకారము తగు చర్యలు తీసుకోవలసినదిగా కమీషనర్ గార్ని కోరుతూ తీర్మానించడమైనది.

**39/226** – తక్షణమే తగు చర్యలు తీసుకొనవలసినదిగా తీర్మానించడమైనది.

**40/227** – ఆమోదించడమైనది.

**41/228** మరియు
**42/229** – కమీషనర్ గారిని తగు చర్యలు తీసుకొనవలసినదిగా తీర్మానించడమైనది.

**43/230** మరియు **44/231** – ఆమోదించడమైనది.

**45/232** – ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

**46/233** – ఆమోదించడమైనది.

**47/234** – ఆమోదించడమైనది.

**48/235** – రాష్ట్ర పర్యాటక శాఖ వారికి రిఫర్ చేయడమైనది.

**49/236** – ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

**50/237** – ఆమోదిస్తూ, ''జిల్లా క్రికెట్ అసోసియేషన్'' వారి సహకారముతో ఏర్పాటు చేయుటకు తగు చర్యలు తీసుకోవలసినదిగా తీర్మానించడమైనది.

**51/238** – ఆమోదించడమైనది.
**52/239** – ఆమోదించడమైనది.
**53/240** – ఆమోదించడమైనది.
**54/241** – ఆమోదించడమైనది.

**55/242** – భూగర్భ డ్రైనేజి కనెక్షన్ నిమిత్తం గతంలో ఆమోదించిన తీర్మానము నెంబర్లు: **1019**, తేది: **29-3-2006** మరియు **51**, తేది: **4-4-2008** ప్రకారము తగు చర్యలు తీసుకోవలసినదిగాను, నెలసరి ఛార్జీ వసూలు ప్రస్తుత విధానమునే కొనసాగించుటకు నిర్ణయిస్తూ తీర్మానించడమైనది.

**56/243** – ఆమోదించడమైనది.

**57/244** – ప్రతిపాదన అమలుపర్చుటకు నిబంధనలు ప్రకారము అవకాశము లేదు. కనుక తిరస్కరించడమైనది.

**58/245** – ఆమోదించడమైనది.
**60/247** – ఆమోదించడమైనది.
**61/248** – ఆమోదించడమైనది.
**62/249** – ఆమోదించడమైనది.
**63/250** – ఆమోదించడమైనది.
**64/251** – ఆమోదించడమైనది.
**65/252** – ఆమోదించడమైనది.
**66/253** – ఆమోదించడమైనది.
**67/254** – ఆమోదించడమైనది.

**68/255** – ఆమోదించడమైనది.
**69/256** – ఆమోదించడమైనది.
**70/257** – ఆమోదించడమైనది.

**71/258** – నగరము నందలి మున్సిపల్ కార్పోరేషన్ ద్వారా రిజిస్ట్రేషన్ కాబడిన అన్ని స్థలములకు లబ్దిదారులు స్వంత ఆస్తిగా పరిగణింపబడాలని వారు వేరొకరికి బదలాయించుటకు, తాకట్టు పెట్టుకొనుటకు అభ్యంతరములేని విధముగా రికార్డుల యందు మార్పు చేయుటకు నిర్ణయిస్తూ తీర్మానించడమైనది.

**72/259** – ఆమోదించడమైనది.

**73/260** – నిబంధనలు ప్రకారం కమీషనర్ గారు తగు చర్యలు తీసుకోవలసినదిగా తీర్మానించడమైనది.

**74/261** – ఆమోదించడమైనది.
**75/262** – ఆమోదించడమైనది.
**76/263** – ఆమోదించడమైనది.

**77/264** – కమీషనర్ గారు పరిశీలించి తగు చర్యలు తీసుకోవలసినదిగా తీర్మానించడమైనది.

**78/265** – ఆమోదించడమైనది.
**79/266** – ఆమోదించడమైనది.
**80/267** – ఆమోదించడమైనది.
**81/268** – ఆమోదించడమైనది.
**82/269** – ఆమోదించడమైనది.
**83/270** – ఆమోదించడమైనది.
**84/271** – ఆమోదించడమైనది.
**86/273** – ఆమోదించడమైనది.
**87/274** – ఆమోదించడమైనది.

**93/280** మరియు **94/281** – ఆఫీసు సూచన ఆమోదిస్తూ, స్థానికంగా వున్నటువంటి నీటి సరఫరాకు ఏ విధమైన ఆటంకము కలుగకుండా అధికముగా వున్న నీటిని మాత్రమే ఇచ్చుటకు అనుమతిస్తూ తీర్మానించడమైనది.

పై అంశముపై సి.పి.ఐ.(ఎం.) సభ్యులు ఈ క్రింది వివరించబడిన అభిప్రాయమును రికార్డు చేయవలసినదిగా కోరినారు.

త్రాగు నీటి అవసరాల కోసం నిర్మించిన ఎన్.ఎస్.సి. బోస్ నగర్ రిజర్వాయర్ నుంచి మ్యాంగో మార్కెట్టుకు నీటి సప్లయి అందించునట్లు కాక, నున్నలో రిజర్వాయరు నిర్మించి, ఆ రిజర్వాయరు నుంచి మ్యాంగో మార్కెట్టుకు నీరు అందించుటకు చర్యలు చేపట్టవలసినదిగా కోరినారు.

**95/282** – రికార్డు చేయడమైనది.

**96/283** – ఆమోదించడమైనది.

**97/284** మరియు
**98/285** – ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

**99/286** – ఆమోదించడమైనది.

**100/287** – నిబంధనల ప్రకారము తగు చర్యలు తీసుకోవలసినదిగా కమీషనర్ గార్ని కోరుతూ తీర్మానించడమైనది.

**101/288** – కమీషనర్ గారిని తగు చర్యలు తీసుకొనవలసినదిగా తీర్మానించడమైనది.

**102/289** – ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

**104/291** – ఆఫీసు సూచన ఆమోదించడమైనది.

సభాధ్యక్షుల వారైన గౌ॥ మేయరు గారు రాత్రి గం.7.30 ని॥లకు సభ ముగిసినట్లు ప్రకటించినారు.

(సం.) వి. రవీంద్ర,
సెక్రటరీ ,
విజయవాడ నగరపాలక సంస్థ.

(సం.) మల్లిక బేగం,
మేయరు మరియు సభాధ్యక్షులు,
విజయవాడ నగరపాలక సంస్థ.

//నకలు//

సెక్రటరీ ,
విజయవాడ నగరపాలక సంస్థ.